# Telugu Jyothi

**A Literary Magazine from The Telugu Fine Arts Society**

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత పత్రిక

http://www.tfasnj.org November - December 2016 http://www.telugujyothi.com


## Thank You! Thank You! Thank You!

**To all writers who contributed articles, stories, poems, and cover pictures in 2016**

Smt.Bhavaraju Bharati
Smt. Savitri Chalam
Smt. Malati Chandoor
Dr. Gavarasana Satyanarayana
Smt. Dasika Syamaladevi
Sri P. Durga Nageswara Rao
Sri Madhu Rachakulla
"Madhu Babu"
Sri. B.V.S Rama Rao
Smt Pappu Suryakantam
Sri Chepuru Subba Rao
Dr. Aziz Premji
"Sravanti"
Sri Munimanikyam
Sri. Kundurti Anjaneyulu

"Ajanta"
Smt Kasinadhuni Radha
Sri M B S Prasad
Smt Sridevi Jagarlamudi
Phani Dokka
Sri Bulusu Laxman
Dr. Uma Iyyunni
Sai Brahmanandam Gorti
Smt. Challa Satyavati
Smt Puttaparti Naga Padmini
Dr. K. Maheswara Prasad
Sri Bapu
Sri Mullpudi Venkata Ramana
Sri Sri
"Puranam Seetha"

Sri Satyam Sankramanchi
Dr. K. Godavari Sarma
Sri Dokka Phani
Sri Deevi Subba Rao
Sri Balagangadhara "Tilak"
Dr. Viadehi Sasidhar
Sri Soumendra Bandopadhya
Sri Gollapudi Maruthi Rao
Smt. Indraganti Janakibala
Sri Yamijala Padmanabha Swamy
Smt. Ramani Balabhadrapatruni
Chi. Chinmayi Chttamuri
Chi. Karunya
Chi. Sarayu Cheemalapati
Chi. Kanna

**Cover Page Artists**: Chi. Srinath Vaddepalli & Google © collections

**To all donors who sponsored advertisements:**

**Dental:**
Dental Illuminations
Esthetic Dental Care

**Medical:**
Internal Medicine Group
Plainsboro Princeton Medical Assoc.
Dr. Ravi Chennapragada (PACA)
Livingston Pediatrics
Gastromed Healthcare
Bay Shore Ophthalmology

**Accounting:**
Balachandar Jayaraman

**Jewelry**: Swarna Jewels

**Indian food/catering**:
Suma Foods, Bhima's

**Financial:**
Theven Theivakumar (New York Life)
George Joseph (MetLife)

**Realtors:**
Asha Vikuntam (Century21)
Roopa Nampally (Coldwell Bankers)
Prema Pinninti (Weidel Realtors)

**Travel:**
Shanthi Travel, AAA Checker, Citi Air

**Home improvement**:
Cosmic Stone & Tile
Balaji Flowers, Vedika Creations

**To those who typed articles**:
Dasika Rao, Bharati Bhavaraju, Radha Kasinadhuni, Vaidehi Sasidhar
& all writers who typed their own articles!

**For managing online Telugu Jyothi:** Madhu Rachakulla

**TFAS Coordinators:** Smt. Sridevi Jagralamudi & Smt. Renu Tadepalli

**For producing softcopy**
Diwakar Peri

# For the if in life®



**Employee Benefit Plans**
**Executive Benefit Plans**
**Pension & Profit Sharing Plans**
**401(k), 403(b), SEP, 412(i) Plans**
**Health Insurance**
**Business Buy Sell Insurance**
**Commercial Insurance**

**Life Insurance**
**Long-Term Care Insurance**
**Disability Income Insurance**
**IRA, Roth IRA & Annuities**
**Retirement Planning**
**Estate Conservation Strategies**
**Auto and Home Insurance**



**George Joseph**
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378

## MetLife®

**One Blue Hill Plaza, 2nd Floor**
**P.O Box 1666, Pearl River, NY 10965**
**www.joseph.metlife.com**

**Tel. : 845-620-3115**
**Cell. : 845-323-3666**

**Get a Quote FREE**

Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.

Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175. Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.

L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 33 సంచిక: 6

**నవంబర్ – డిసెంబర్** 2016



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
president@tfas.net

**Vice-President**
***Madhu Anna***
1105 New Dover Road
Edison., NJ 08820
(201) 647-5447
vicepresident@tfas.net

**Secretary**
***Sreedevi Jagarlamudi***
13 Julie Coart
Somerset, NJ 08873
(732) 470-7055
secretary@tfas.net

**Treasurer**
***Ranga Madisetty***
5 Woodbury Ct
Edison., NJ 08820
(973) 207-0132
treasurer@tfas.net

**Annual Events**
***Indira Vangala***
(908) 692-9346
events@tfas.net

**Youth Services**
***Renu Tadepalli***
(848) 248-7285
youth@tfas.net

**Membership Services**
***Satya Nemana***
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520
(732) 762-7104
membership@tfas.net

**IT Services:**
***Srinivas Bharthavarapu***
(347) 668-9861
info@tfas.net

**Community Affairs:**
***V. Vidya Sagar Ammu***
(732) 539-2848
community@tfas.net

**Advisors**
Dr. Ramakrishna Seethala
Anand Paluri
Ram Kolluri

**Past Editor**
Dr. Murty Bhavaraj

**Founder Editor:**
Late Dr. Kidambi Raghunath



**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or editor@telugujyothi.com

**Associate Editors:** **Radha Kasinadhuni** - Essays; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems; **Bhavaraju Bharati** – Youth & Community News; **Anantha Sudhaker Uppala** Production Support**; Madhu Rachakulla** Web,Content, Special Projects**; Sreedevi Jagarlamudi** and **Renu Tadepalli** representing TFAS Board of Trustees.


## మా మాట

"పిబరే రామ రసం .." అని కర్ణాటక సంగీత ప్రియుల్ని సంగీతరసాంబుధిలో ఓలలాడించిన గళం మూగ పోయింది. సంగీత-సాహిత్యాలని నిలువెత్తున నిలబెట్టిన తరం వెళ్ళిపోతోంది. ఏడవ ఏట సంగీత కచేరీ చేసి, గురువుల చేత ఇంక నేర్చుకునేది ఏదీ లేదనిపించుకున్న గాన గంధర్వుడు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఇకలేరు. అనేకమయిన కీర్తనలనాలపించి, తనే అనేక రాగాలు సృష్టించి, అనేక కీర్తనలు రచించి కర్ణాటక సంగీతాన్ని పరిపుష్టం చేసిన స్వర బ్రహ్మ "ఆది అనాదియు నీవే కావా" అని తాను కీర్తించిన నాద బ్రహ్మలో ఐక్యం అయ్యారు. **వారి దివ్యస్మృతికి తెలుగుజ్యోతి అంజలి ఘటిస్తోంది**. ఈ సందర్భంలో శ్రీ గొల్లపూడి మారుతీ రావు గారు శ్రీ బాలమురళీ కృష్ణ గారితో తమకు గల అనుబంధాన్ని గురించి వ్రాసిన "గాన గంధర్వుడు" ప్రచురిస్తున్నాం. "యావత్ తైలం – తావద్ వ్యాఖ్య" అంటే దీపంలో చమురు వున్నంతవరకే వెలుగుతుంది. ఆ వెలుతురున్నంత వరకే రచన కొనసాగుతుంది. పత్రికా రచన-నిర్వహణలో చమురు అంటే పాఠకుల, రచయితల ప్రోత్సాహం అని వేరే చెప్పక్కరలేదు. దురదృష్టం కొద్దీ తెలుగుజ్యోతికి ఇది లుప్తం అవుతోంది. దానివల్ల సంపాదకుల్లో కూడా నిరుత్సాహం పెరుగుతోంది. గత సంవత్సరంగా ఇది తెలుగుజ్యోతి విడుదలలో కూడా ప్రతి ఫలిస్తోంది. ఒక సంస్థ – ఒక ప్రచురణ విషయంలో ఇది ఆత్మహత్యా సదృశం. తెలుగు జ్యోతి నిరంతరంగా వెలువడాలంటే తెలుగుకళాసమితి సభ్యులు, తెలుగుజ్యోతి పాఠకుల సహకారం తప్పనిసరి. మీరు తెలుగుజ్యోతి కి ఏవిధంగా సహాయం చెయ్యగలరో మా ఈమెయిల్ కి తెలియచెయ్యండి. ఇది ప్రకటన కాదు పరివేదన. అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| అధ్యక్షులవారి సందేశం | 4 |
| From the desk of the Treasurer | 4 |
| ఒక మంచి మాట "తెలుగు జ్యోతి" | 6 |
| గాన గంధర్వుడు శ్రీ గొల్లపూడి మారుతీ రావు | 7 |
| పట్టుచీర శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల | 10 |
| మన ప్రాచీన రచయితలు శ్రీ యామిజాల పద్మనాభస్వామి | 12 |
| ప్రయాణం శ్రీమతి బలభద్రపాత్రుని రమణి | 20 |
| మా గృహ నిర్మాణం కీ.శే. మునిమాణిక్యం | 27 |
| సంబోధన (నాడు - నేడు) శ్రీమతి భారతి భావరాజు | 34 |
| మన మందిరాలు డా. ఉమ ఇయ్యుణ్ణి | 37 |
| చిత్రాల్లో నవరసాలు బాపు | 38 |


కవర్ పేజీ : "**తెలుగు జ్యోతి కిరణాలూ 2016**"

గత ముప్ఫయ్ వర్షాలుగా తెలుగుజ్యోతి నిరంతరాయంగా ప్రచురితమవుతోంది. ఇది ఇంకా అనేక సంవత్సరాలు ఇదే సాహిత్య విలువలతో కొనసాగుతుందని ఆశిస్తాను. ఈ సంవత్సరం తెలుగు సాహిత్యంలో లబ్ధప్రతిష్టులయిన రచయితల రచనలు పునర్ముద్రించాము. చక్కటి సాహిత్యవిలువలతో కూడిన రచనలు అందించాలన్న తపన ఒక కారణమయితే, సమకాలీన రచయితల ఆదరణ కరువవడం మరోకారణం. కొత్తసంవత్సరంలో ఈ పరిస్థితి మారుతుందని ఆశిస్తున్నాను. ఈ సంచికలో కూడా కొన్ని మంచి రచనలు ఇవ్వడానికి ప్రయత్నించాము. ముఖ్యంగా శ్రీమతి బలభద్రపాత్రుని రమణి గారి "ప్రయాణం" కధ. ఈ స్మార్ట్ ఫోన్ ప్రపంచంలో మనుషుల్లో ఆప్యాయతల్ని నిర్లక్ష్యం చేయ్యద్దనే సందేశం వుంది. ఈ నూతన సంవత్సరం మీకందరికీ ఎనలేని సంతోషాన్ని తేవాలని ఆశిస్తూ ... శలవు తీసుకుంటున్నాను.

భవదీయుడు దివాకర్ పేరి


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear TFAS Family Members and Supporters,

On behalf of TFAS Executive Committee, Happy Holidays! I wish you & your family in advance a very happy New Year 2017.

We have completed TFAS Deepavali 2016 Celebrations successfully on October 29th. It was a great response and more than 700 people attended. Once again I would like to thank our Donors, Sponsors, Supporters and members for their support which helped us to have a minimum ticket price and able to conduct a very successful Deepavali event.

We are extremely happy to share that TFAS has earned the honor and privilege to be as an official certifying organization for the US President's Volunteer Service Award. This is a great opportunity for TFAS member kids which can help in college career, I would like to request all TFAS members to utilize this great opportunity**.** For participation details and further information please visit TFAS web site or reach out to TFAS youth chair.

As everyone aware that we adopted new by Laws as of October 2016, we are starting to implement new bylaws clauses and will be completed by next couple of months.

We are planning for our upcoming TFAS Sankarnthi Celebrations in January. I would like to invite you all for TFAS Sankranthi celebrations in January 2017. TFAS Executive committee is planning a quality program. Please participate in various competitions with your family and friends, and be part of our Sankranthi celebrations. Please stay tune for more details.

Once again Thanks to my Executive Committee for actively working and supporting me in all TFAS activities.

Guru Alampalli
President TFAS
president@tfas.net

**From the desk of the Treasurer …**

Deepavali Celebrations Expenses:

| Expenses | | | Receivables | |
|---|---|---|---|---|
| Venue | $ 2,632.50 | | Sponsorship | $18,400.00 |
| Artists | $ 4,361.00 | | Vendor Revenue | $ 2,550.00 |
| Certifcates | $ 120.00 | | Sports Revenue | $ 1,680.00 |
| Plaques | $ 1,068.00 | | Ticket Sales | $ 5,500.00 |
| Sound/Photo | $ 1,150.00 | | Sub Total | $28,130.00 |
| Sports/Cash Prizes | $ 750.00 | | Tickets Recv.(EC) | $ (575.00) |
| Media/Décor | $ 550.00 | | Sponsorship Recv. | $ (2,500.00) |
| Food | $ 3,500.00 | | Total Receivables | $25,055.00 |
| Sports Exp | $ 221.00 | | | |
| Miscellaneous | $ 158.00 | | | |
| Total Expenses | $14,510.50 | | Net Profit | $10,544.50 |

Kucheri
Your Home for Local Events

This service is absolutely free!!!

Single site to Post & get information on local musical events in US, Canada & India.

- Organizers – Publish your events and get visibility. Registration & login required
- Music Lovers – Attend and enjoy the music. No login or registration required.
- Artists – Engage & Plan

**http://www.kucheri.com/**



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

www.gastromedhealthcare.com
Gastromed@aol.com

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

## మంచిమాట

(భర్తృహరి సుభాషితం)

*కేయురా న విభూషయంతి పురుషం, హారాన చంద్రోజ్వలా*
*న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజా*
*వాణ్యేకా సమలం కరోతి పురుషం, యా సంస్కృతా ధార్యతే;*
*క్షీయంతే ఖలు భూషణాని సతతం, వాగ్భూషణం భూషణం*

చేతులకు ధరించిన కేయూరాలు, కంఠం మీద ధరించిన హారాలు, తల మీద పెట్టుకునే అలంకారాలు, స్నానంతరం పూసు కునే సుగంధ లేపనాలు, పుష్పాలవల్లో, మానవుడికి సౌందర్యం రాదు. వాణి అంటే మనం పలికే పలుకు వల్లే మన సంస్కృతి అంటే నాగరికత ప్రస్ఫుటమయి మనని పరిపూర్ణ మానవునిగా స్ఫురింప చేస్తుంది. అందువల్ల "వాగ్భూషణం" అంటే వాక్కు అనే భూషణం (నగ) మనిషికి నిజమయిన భూషణం (అలంకారం) అని భర్తృహరి భాషితం.

దీనిని బాగా అర్థం చేసుకునేటందుకు ఒక మంచి ఉదాహ రణ చూదాం. వాల్మీకి విరచితమయిన శ్రీమద్ రామాయణ కావ్యం లో సుందరకాండ ఒక సుందరమయిన కాండ. దీన్ని గురించి పెద్ద లు చెబుతూ

*సుందరం సుందరో రామః సుందరే సుందరీ కథా*
*సుందరం సుందరే సీతా సుందరే సుందరం వనం*
*సుందరే సుందరం కావ్యం సుందరే సుందరం కపిః ...*

ఆగండాగండి ...

"పుంసాం మోహన రూపాయ..." అని కీర్తించబడిన శ్రీ రామచంద్రుడు సుందరుడంటే సరే! విశ్వకర్మ నిర్మితమయిన, అశోక వనం సుందరమంటే ఒప్పుకుంటాం. "బాలేన రమతే సీతా బాలచంద్ర నిభాననా ..." అని శ్రీరామసచివుడు సుమంతునిచే కీర్తించబడిన "శ్రీ"దేవి – సీతాదేవి, మహాసాధ్వి అందమయినదంటే సబబే. కానీ "సుందరం కపిః" – వానర రూపుడైన హనుమంతుడు సుందరుడెలా అయ్యాడు?

రామాయణంలో హనుమంతుడు మొదట కనిపించేది – సీతాన్వేషణ చేస్తూన్న రామ లక్ష్మణుల్ని చూసి వారి ఆనుపాను లు తెలుసుకోగోరిన సుగ్రీవుని పనుపున వారిని చేరి, మీరెవరని, మీరెందుకు ఈ కానలపడి తిరుగుతున్నారని ప్రశ్నిస్తాడు. వారితో హనుమ మాట్లాడినతీరు గురించి శ్రీరామచంద్రుడే లక్ష్మణునితో ఇలా అంటాడు.

*"నా ఋగ్వేదవినీతస్య నా యజుర్వేద ధారిణః*
*నా సామవేద విదుషః శక్యంమేవ ప్రభాషితః*

"లక్ష్మణా ! నాలుగు వేదములు, నవ వ్యాకరణములు చదివిన వ్యక్తికి మాత్రమే ఇంత మధురముగా మాట్లాడగల శక్తి వుంటుంది. యితడు మాట్లాడునప్పుడు ముఖమునందు, కనులయందు, ను దురు కనుబొమలు మొదలయిన శరీరావాయువములయందు ఎట్టి అవలక్షణములు కానరాలేదు. (పూర్తి పాఠం సుందరకాండ మూడవ సర్గ శ్లో. 27-39) ఇలా శ్రీరామచంద్రుడు హనుమ వాగ్వి భవాన్నేకాదు–మనం ఎలా మాట్లాడాలో కూడా మనకి ప్రభో ధిస్తాడు.

అలాగే లంకకు పోయి సీతాన్వేషణ చేసినప్పుడు తన ఆతిథ్యాన్ని స్వీకరించమన్న మైనాకుడితో, దేవతల పనుపున తన బుద్ధి వైశిష్ట్యాన్ని, నిబద్దతను పరీక్షించవచ్చిన నాగమాత సురసతో, తనని అడ్డగించిన లంకాధిష్టాన దేవత "లంక"తో తన సంభాషణల్లో ఎంతో వాక్చాతుర్యం చూపిస్తాడు. అన్నిటికన్నా ము ఖ్యమయినది, వచోనిపుణతకు పరాకాష్ట ఆత్మాహుతికి గురి కాబోతున్న సీతమ్మను వారించడానికి హనుమ ఎన్నుకున్న "శ్రీ రామ కథ". రాజసభలో రావణునితో మాట్లాడిన మాటలు హనుమ రామభక్తికి, రాజనీతి చతురతకు అద్దం పడతాయి.

ఎప్పుడు ఏమి మాట్లాడాలి, ఎలా మాట్లాడాలి, ఎంత మాట్లాడాలి అన్నదానికి ఉదాహరణ తన లంకాన్వేషణ గురించి వానరులతో, తదుపరి శ్రీరామునితో మాట్లాడిన మాటలు. సీత మ్మతో తను మాట్లాడిన విషయాలు తప్పించి, తన బల విక్రమా న్ని, లంకావిశేషాల్ని వానరులతో గొప్పగా, గర్వంగా చెప్పిన హను మ, శ్రీ రామునితో మాత్రం ఈ గొప్పలేమీ చెప్పడు. ఎంతో వినయం గా తను సీతమ్మతో చెప్పిన శ్రీరాముని సందేశం , సీతమ్మ శ్రీ రామునికి పంపిన అభ్యర్థన గురించి మాత్రమే ప్రసంగిస్తాడు. ఆఖ రుగా "నా మాటలతో అమ్మను ఓదార్చి స్వాంతన పరిచితిని. నా సమక్షమునసే సీతాదేవి ఊరట పొంది, ఇప్పుడు ప్రశాంత చిత్త

ముతో వున్నది” అన్న మాటలతో శ్రీరామచంద్రుని కూడా స్వాంత న పరుస్తాడు. (హనుమద్వాగ్వైభవాన్ని పూర్తిగా అర్థం చేసుకో వాలంటే ఉషశ్రీ గారు ప్రారంభించగా, అయన మరణానంతరం వారి పెద్ద కుమార్తె శ్రీమతి గాయత్రీ దేవి పూర్తిచేసిన “రామాయణంలో హనుమంతుడు” చదవండి.)

ఇప్పుడు ఈ భర్తృహరి సుభాషితానికి మనవాడయిన ఏనుగు లక్ష్మణకవి తెనుగు సేత చూడండి.

*భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతారహారముల్,*
*భూషితకేశపాశమృదు పుష్పసుగంధ జలాభిషేకముల్*
*భూషలు గావు, పూరుషుని భూషితుc జేయుc బవిత్ర వాణి, వా*
*గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్ని యున్.*

భూరిమయాంగదతారహారముల్ మర్త్యులకు భూషలుగావు( మనుషులకు అంగదములు అంటే చేతులకు ధరించే కేయూ రాలు, హారాలు అలంకారాలు కావు). భూషితకేశపాశమృదు పు ష్పసుగంధ జలాభిషేకముల్ భూషలు గావు (స్నానంతరం పూసు కునే సుగంధ లేపనాలు, పుష్పాలు, సుగంధ జల స్నానాలు అలంకారాలు కావు. పురుషుని భూషితుc జేయుc బవిత్ర వాణి, వాగ్భూషణమే సుభూషణము ( మానవుని నాగరికత స్ఫురింప చేసే భూషణము మానవుని పలుకులే. “వాగ్భూషణం” అంటే వాక్కు అనే భూషణం (నగ) మనిషికి నిజమయిన భూషణం (అలంకారం) భూషణముల్ నశియించు నన్నియున్ (మిగిలిన అలంకారములన్నీ నశించిపోయేవే అని లక్ష్మణ కవి తాత్పర్యం.

## గాన గంధర్వుడు

శ్రీ గొల్లపూడి మారుతీ రావు, మద్రాసు (ఇండియా)

త్యాగరాజ స్వామి ఐదోతరం గురు సంపద నాకు దక్కిన అదృష్టం – అని మంగళంపల్లి బాలమురళీకృష్ణ గర్వపడ్డారు. గతం లో నేను సంపాదకత్వం వహించిన ‘సురభి’ పత్రికకి ఇంటర్వ్యూలో.

బాలమురళి గురువులు పారుపల్లి రామకృష్ణయ్య పంతులుకి మానాంబుచావిడి (ఆకుమళ్ళ) వెంక టసుబ్బయ్య సంగీతబిక్ష పెట్టారు. అంతకు ముం దు మరీ చిన్నతనంలో తండ్రి పట్టాభి రామయ్య ఏకైక సంతానంగా ప్రతీ రాత్రీ పక్కనే పడుకుని ఆయన చెప్పే సరళీ స్వరాలూ, వర్ణాలూ – అన్నీ జ్ఞాపకం చేసుకున్నారు. ఏడో ఏట గురువు వుంటే మంచిదని తండ్రి పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గరకి తీసుకెళ్ళారు. “ఏదీ నీకొచ్చిన పాట ఒకటి పాడు” అన్నారాయన. పాడారు. వీడిని ఇంట్లో దింపి మధ్యాహ్నం రమ్మన్నారాయన. వస్తే “వీడికి చెప్పవలసినదేమీ లేదు. వచ్చినవి మననం చేసుకోవడమే” – అన్నారట.



1939 జులై 6న మొదటి కచ్చేరీ. సభలో నాన్న, గురు వు వున్నారు. 9 నుంచి ఒక గంట సాగాలి. పదిన్నరయినా సాగు తోంది. గురువు వేదిక మీదకి వచ్చి కుర్రాడిని ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్ళి దిష్టి తియ్యమన్నారు. తర్వాత ముసునూరి సత్య న్నారాయణ భాగవతార్ హరికథ చెప్పాలి. చెప్పలేనని ఆయన వేదిక దిగి పోయారు. పట్టాభిరామయ్య మురళి వాయించే వారు. కొడుక్కి ‘మురళీ కృష్ణ’ అని పేరు పెట్టుకున్నారు. ముసునూరి సత్యనారాయణ ‘బాల’ కలిపారు ఆ రోజు. ఆ విధంగా బాల మురళీకృష్ణ అయ్యారు.

తర్వాత తిరువయ్యూరులో దిగ్దంతుల ముందు అలవోకగా పాడే కుర్రాడిని చూసి అబ్బుర పడి వీణ ధనమ్మ ఎత్తుకుని తనతో తీసుకుపోయి దిష్టి తీసిందంటారు. వారి ఇంటికి ఎదుటి సత్రంలో వారి గురువు గారి ఆధ్యాత్మిక గురువు విమలా నంద భారతీ స్వామి విడిది చేసారు. చాతుర్మాస దీక్ష చేస్తున్నారు.బాల మురళికి కబురు పంపించారు. ‘ఒక్క మాట చెప్తావా? త్యాగరాజుకి ముందు సంగీతం ఎలా వుండేదంటావు?’ అన్నారు. ఒక క్రమబద్ధమయిన ధోరణిలో లేదన్నారు. ‘ఆయన ఇదివరకెన్నడూ చెయ్యనిది, చెయ్యలేనిదీ చేసారు. చరిత్రలో మిగి లారు. ఆ పని నువ్వూ చెయ్యి’ అన్నారు. అప్పుడాయనకి 16. మరో రెండేళ్లలో 72 మేళ కర్త రాగాలలో కృతులు చేసారు. అది

అప్పటికీ, ఇప్పటికీ అపూర్వం. అనితర సాధ్యం. ఆయన జీవిత మంతా అనితర సాధ్యమయిన సంగీతాన్నే ఆరాధించారు.

బహుశా ఆయన గొంతులో పలకని గమకం రవ్వ సంగతి లేదేమో. ఎప్పుడూ విన్న కీర్తనని వింటున్నా మరేదో కొత్త మర్యాద, జీవ లక్షణం పలుకుతుంది, మైకు ముందు కూర్చుంటే గొప్ప అధికారం, ధిషణ రూపు దిద్దుకున్నట్లు వుంటుంది. ఆయనలో చిలిపిదనం వుంది. సరదా వుంది. ప్రతీ క్షణాన్నీ అనుభవించే 'సరసత' వుంది. తాను ఆనందిస్తూ పాడతారు. ఆ ఆనందాన్ని రసికునికి పంచి ఆ క్షణాన్ని అజరామరం చేస్తారు.

దాదాపు 53 ఏళ్ల కిందట విజయవాడ రేడియో కేంద్రం 'భక్తి రంజని' విని రంజించని వారెవరూ లేరు. జాతీయ స్థాయిలో ఆ కార్యక్రమం పరిమళించింది. ఆ గుబాళింపుకి అధ్యక్షుడు బాల మురళి. ఇంకా శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి, వివీ కనకదుర్గ, ఎంవీ రమణ మూర్తి, సూర్యారావు ప్రభృతులు వుండే వారు. ఉదయమే అహిర్ భైరవిలో 'పిబరే రామరసం' చిప్పిల్లేది. ఈ విందుకి కారకులు-మరొక మహానుభావుడు-ఇంకా విజయవాడలో వున్నారు. బాలాంత్రపు రజనీకాంతరావు గారు. ఆయనకిప్పుడు నూరేళ్ళు.

ఆయన సంగీత ప్రపంచంలో ఏమిచేసారని కాదు. ఏమి చెయ్యలేదని ప్రశ్నించుకోవాలి. భీంసేన్ జోషీ, అజయ్ చక్రవర్తి వంటి వారితో 'జుగల్ బందీ' కి శ్రీకారం చుట్టారు. అవి అపూర్వమయిన కచ్చేరీలు. స్వరశ్రీ, మహతి వంటి కొత్త రాగాలను సృష్టించారు. ఇక – సంగీత రచనలో ఆయనకి ఆయనే సాటి. నాటలో 'అమ్మ' వర్ణం వింటే పులకించిపోతాను. రామప్రియ మరొక కళాఖండం. కదన కుతూహలం తిల్లాన – ఇలా ఏరడం వారి ధిషణకి అన్యాయం చేసినట్లు.

మా ఇంట్లో దసరా నవరాత్రులకు బొమ్మలకొలువు ప్రత్యేకత. 2008 ఆగస్టు 10న సతీ సమేతంగా వచ్చారు. వారికీ పాదాభివందనం చేసి శాలువా కప్పాను. నాకు చాలా ఇష్టమయిన అయన రచనని పాడమన్నాను. కానడలో 'బృహదీశ్వర మహాదేవ!' నా చేతిని ఆప్యాయంగా పుచ్చుకుని పాడారు. ఆయన పాటలో, రచనలో ఈ జన్మకే పరిమితం కాని ఉపాసనా బలమేదో కనిపిస్తుంది.

ఆఖరుసారి విశాఖపట్నం బీచిలో విశ్వప్రియ హాలులో ఇస్కాన్ ఉత్సవాలలో పాడారు. పాట సాహిత్యం మరచిపోతున్నారు. వృద్ధాప్యం ఓ జీనియస్-ని ఏమారుస్తోంది. కానీ అయన లొంగడం లేదు. సాహిత్యం జ్ఞాపకానిది. ఉద్ధతి జీన్స్-ది. కాస్సేపయ్యాక సునాద వినోదిని రాగంలో మైసూర్ వాసుదేవాచార్ 'దేవాది దేవ' ఎత్తుకున్నారు. అంతే నభూతో నభవిష్యతి. అది ఒక మహాగాయకుడి విజృంభణ.

బాలమురళీ కృష్ణ ఈ తరం సంగీతానికి అధ్యక్షుడు. ఏ తరంలోనయినా కనిపించని అరుదయిన గంధర్వుడు. A complete musical genius. (సాక్షి దినపత్రిక సౌజన్యంతో)








# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance**

**High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

# పట్టుచీర

శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల

ఉత్తరం చేతిలో పట్టుకుని లోపలి పరుగెట్టింది శశి. మూడు నెలల క్రితం ముచ్చటగా పడిన మూడు ముళ్ళు ఆమెలో కొత్త పులకింతలు రేపుతున్నాయి. ఉండుండి మంగళసూత్రాలు ఊరికే గిలిగింతలు పెడుతున్నాయి. అలవాటుగా పరుగుపెడితే కాలిమట్టెలు, పట్టాల మువ్వలు మురిపెంగా మోగుతున్నాయి. బంగారు గాజుల మధ్య ధగధగ మెరిసే మట్టిగాజుల మౌన సంగీతాలు మదిలో విని పిస్తున్నాయి.

"అమ్మాయీ! ఉత్తరం ఎక్కడ్నించి" వంటింట్లోంచి కాంతమ్మ మూడోసారి కేకేసింది. శశి అప్పటికే ఉత్తరం తెరిచి రెండుసార్లు చదవడం పూర్తీ చేసింది. మంత్ర ముగ్ధలా అదే మళ్ళీ మొదలు పెట్టబోతుండగా – తల్లి కేక వినిపించింది.

"ఆ...వస్తున్నాను" అంది.

"రానక్కరలేదు. ఉత్తరం ఎక్కడినుంచీ అంటే మాట్లాడ వేమే మా తల్లీ" అంది.

"ఆయన రాశారమ్మా" అంది నెమ్మదిగా. ఆ మాటతో తల్లి మరింక మాట్లాడదన్న ఆశతో.

"ఏమంటాడు" అంటూ దీర్ఘం తీసింది కాంతమ్మ.

"ఏమి లేదు. అంతా బాగున్నార్ట" అంది ముక్తసరిగా. కాంతమ్మ ఆశ్చర్యంగా కూతురి ముఖంలోకి చూసి,

"అదేమిటే అంత పెద్ద కాగితంలోనూ ఆ రెండు ముక్క లేనా" అని "సర్లే పిచ్చి ముఖమా! ఏదో రాసి ఉంటాడు అల్లుడు" అంటూ పనిలో పడిపోయింది. తల్లి అక్కడితో వదిలినందుకు తేలికగా నిట్టూర్చింది. శశి మళ్ళీ ఉతరం చదవటం మెదలుపెట్టింది. చివర రాసిన మాటలు ఆమెను మరీ గిలిగింతలు పెడుతున్నాయి.

"శశి డియర్! మామిడిపండు మీద నల్ల జరీ అంచు పట్టు చీర నీకెంతో బాగుంటందని ఊహించుకుంటూ నేనే స్వయంగా వెళ్లి కంచి షోరూం లో కొన్నాను. నువ్వా చీరలో ఎంత మెరిసిపోతావో చూడాలని తహతహలాడిపోతున్నాను.

నేను శుక్రవారం వస్తున్నాను. మళ్ళీ ఆఫీసు టైముకి ఇక్కడికి వచ్చేస్తాను. ఆ చీర కట్టుకుని నువ్వు పూజ పేరంటం చేసుకుని నా దగ్గర కొచ్చి, మెత్తని ఆ పట్టుచీరలో..." శశి చటుక్కున వుత్తరం చదవడం మానేసింది. ఆమె బుగ్గలు కెంపు లయ్యాయి. సిగ్గుతో వొళ్ళంతా పులకించి పోయింది. తనకి అత్తవారు పంపిన శ్రావణపట్టీ పట్టుచీర మడతలో ఉత్తరం భద్రంగా దాచుకుంది.

ఆఖరి పేరంటం పూర్తీ చేసుకుని శశి వేగంగా నడుస్తోంది. ఎన్నాళ్ళకో చూసిన లక్ష్మి మధ్యల్లో కనిపించి పదినిముషాలు ఆపేసింది. అయినా హడావిడిగా వదిలించుకుని వచ్చేసింది. మనసు నిండా అలజడి ఈయన వచ్చేశారే! వచ్చేస్తే తానింకా రాలేదని చిటపట లాడుతున్నారేమో! అమ్మ కాఫీ అయినా ఇచ్చిందో లేదో. అమ్మ కాఫీలో పంచదార ఎక్కువ వేస్తుంది. ఆయనకీ కాఫీలో పంచదార ఎక్కువ పడకూడదు. చేదుగా వుండాలి.

శశి అనేక రకమైన ఆలోచనలతో సతమతమవుతూ చకచకా నడుస్తోంది. సన్నగా జల్లు ప్రారంభమైంది. ఆరు గంటలయిందో లేదో చీకట్లు ముసురుకున్నాయి. ఎలాగైతేనేం పరుగులాంటి నడకతో యింట్లో కొచ్చి పడింది శశి.

భర్త వచ్చేశాడేమో చూసింది. వచ్చిన జాడేం లేదు. తల్లి నడుగుదా మనుకుంది. వెంటనే సిగ్గు వచ్చి ఆగిపోయింది. అంతలోనే వచ్చి తను లేనని మళ్ళీ బయటకెళ్ళిపోలేదు కదా అని భయపడిపోయింది.

ముఖం చూసుకుంది అద్దంలో-మెడనిండా గంధం అదరూ పెట్టిన బొట్టు ఎదిగి ఎదిగి పావలా కాసంతయింది. జడలో చేమంతులు మల్లెలు చెంపల మీంచి తొంగి చూస్తున్నాయి. పాత సినిమా పాట గుర్తుకొచ్చింది.

పడమట సంధ్యారాగం.

కుడి ఎడమల కుసుమ పరాగం

అంటూ కూని రాగం తీసుకుంటూ కాళ్ళు కడుక్కోటానికెళ్ళింది.

"అమ్మాయి శశి – ఆ పట్టుచీర మార్చుకుని ముందు గది కాస్త సర్దు. మరీ గందరగోళంగా వుంది. అతనొస్తాడు" అంది వంటింట్లోంచి. సెనగలు సాతాళిస్తున్న గుబాళింపు గుప్పు మంది.

WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

EOE M/F/D/V

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

శశి చీర మార్చకుండా ఇల్లు శుభ్రంగా సర్దేసింది. చీపురుతో ఊడ్చి పోగు తలుపుచాటుకు తోసింది. ఇంతలో కాంతమ్మ "చీర మార్చుకోవే! పాడయిపోతుంది" అంటూ దీర్ఘం తీసింది.

"మార్చుకుంటాలే" అంటూ తనూ సాగదీసి తలలో పూలు సర్దుకోవడం – బొట్టు చిన్నదిగా సరిదిద్దుకోవడం చేస్తోంది. మదిలో – చెలి మోహన రాగం ఊ... ఊ... జీవితమే మధురానురాగం.

వానజల్లు కాస్త పెరిగింది. శశి గుండె దడదడ లాడింది. మధ్యలో తడిసిపోతారేమో – తల తడిస్తే మంచిది కూడా కాదు – అసంకల్పితంగా వీధి వాకిట్లోకి వెళ్లి చూసింది.

రివ్వున గాలి ముంగురుల్ని రేపింది. సన్నటి జల్లు జకెట్టుని తడిపింది. మళ్ళీ ఇంట్లోకి వచ్చింది.

"ఇదిగో చెప్పిన మాట వినవు కదా! వానలో కూడా తడిపేసుకున్నావెందుకూ ఖరీదైన చీర – విప్పేసి వాయిల్ చీర కట్టుకుని, సాపుగా మడతెట్టుకునీ ..." తల్లి మాటల్ని తుంచేస్తూ... "అబ్బ ఉండవే! చంపుకు తింటున్నావు. మార్చుకుంటాను లేవే" అని విసుక్కుని, అక్కడే వున్న వారపత్రిక అందుకుని తిరగేయడం మొదలుపెట్టింది.

ఆమె బుర్ర చురుకుగా ఆలోచిస్తోంది. ఈ మహానుభావులు మరో అరగంట ఆలస్యం చేస్తే, అమ్మ నన్ను సాధించి సాధించి పట్టు చేర మార్పించి గానీ వూరుకోదు. తీరా ఆయన వచ్చేసరికి తనా చీరలో వుండకపోతే కోపమొస్తుందేమో! కాకపోయినా నిరుత్సాహపడినా తను సహించగలదా? అయినా అమ్మకు బొత్తిగా ఏమితెలీదు.

"ఏమే మళ్ళీ పుస్తకం పట్టావు! చీర మార్చుకోవే అంటే వినవు కదా! నలిగిపోతుందని కదా చెప్తున్నాను. పొద్దున్న పక్కింటి కామేశ్వరికి చూపించాను. ఆ చీర ఎనిమిది వందలకి తక్కువ ఉండదని చెప్పింది. తెలుసా!" అంది బుద్ధి చెప్తున్న ధోరణిలో.

"అందమే కనిపిస్తోంది. నీ చెవిలో పడడమే లేదు" అంది.

"మారుస్తాగా" అంది,

"అవునూ! చెప్పిన మాట వెంటనే వినవు. ముచ్చుమూడు రూపులా తండ్రి పోలికే. నోట్లోంచే ఊడిపడ్డావు మా తల్లీ" అంది. శశి వెయ్యి దేవుళ్ళకి మొక్కుకోవడం మొదలుపెట్టింది. "అవునూ! ఇంత మొండితనమైతే రేపు అత్తారింట్లో..." బయట గేటు చప్పుడైంది. కాంతమ్మ మాటలు ఆపేసింది. శశి ఆశగా వీధి వైపు చూసింది. అతనే – ఒక్క పరుగు తీసింది. ఆతను చూస్తూనే పక్క గదిలోకి వెళ్ళిపోయారు. మంచి నీళ్ళ గ్లాసు తీసుకుని అతని వెనకాలే వెళ్లి నీళ్ళ గ్లాసు కిటికీలో పెట్టి అతన్ని చూసింది. అతను ఆశ్చర్యంగా భార్యను చూసి, మురిపెంగా ముద్దు పెట్టుకుని గట్టిగా కౌగలించుకున్నాడు.

"శశి! ఈచీరలో నువ్వెంత బాగున్నావో తెలుసా" అంటున్న అతని మాటలు పరవశంగా వింది. ఆ మాటలకోసం ఎంతసేపు గానో ఎదురు చూస్తోంది. ఆ మాటలు తియ్యగా గుండెల్ని తాకుతున్న వేళ – "అమ్మాయీ శశి! చీర మార్చుకుని కంచాలు మంచి నీళ్ళు పెట్టు – అన్నలు వడ్డిస్తాను" అంటూ సూదైన బాణాల్లా తల్లి మాటలు దూసుకోచ్చాయి

శశి ఏదో సమాధానమివ్వబోయింది. అతనామేకా అవకాశం ఇవ్వలేదు.

అమ్మకు నిజంగా బుద్ధి లేదు అనుకుంది శశి మనసులో.

## మన ప్రాచీన రచయితలు –కొన్ని చమత్కార ఘట్టాలు

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

*అంగములలోన మేలుత్త మాంగమందు*
*నుత్తమంబులు కన్నుల ఉర్వి జనుల*
*కట్టి కన్నులు లేవనుటంతె కాక*
*ఉత్తముఁడు కాఁడె సద్గుణ యుక్తి నతఁడు*

కూతురుని ధృతరాష్ట్రున కివ్వడానికి నిశ్చయించానని గాంధార పతి చెప్పగా బంధువులు అన్న మాటలు.

*సర్వస్య గాత్రస్య శిరః ప్రధానం*
*సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్*

అంటారు పెద్దలు అవయవాలన్నింటా తల ఉత్తమం-సర్వేంద్రియాలలో నయనం ముఖ్యం. అలాటి కన్నులు లేవు గాని ధృతరాష్ట్రునికి లోటేమిటి? ఎన్ని ఉంటే ఏం లాభం? కళ్ళులేవు. బలే మంచి పెండ్లి కొడుకు అన్నారు. ఏ పిల్ల అయినా చివరికి వీరేశ లింగం గారి చాదస్తపు చలమమ్మ కూడా ఒప్పుకోదు పెండ్లాడడానికి. కాని గాంధారి 'గీత' అలా ఉంది. వాణ్ణే పెళ్లాడతానని ఒప్పుకుంది.

గురువుగారు కోరినట్టు అర్జునుడు ద్రుపదుణ్ణి జయించి రధానికి కట్టి తెచ్చి గురుదక్షిణగా అప్పగించాడు. అప్పుడంటాడు ద్రోణుడు.

*వీరెవ్వరయ్య ద్రుపద మ*
*హా రాజులె ఇట్లు కృపణులయి పట్టువడన్*
*వీరికి వలసెనె అహహా! మ*
*రాజ్య మదాంధకార మది వాసెనొకో*

అని. పిల్లవాడికి పాల కోసం ఆవు కావాలనీ. సహాధ్యాయి కదా ఆ మాత్రం ఉపకారం చేయక పోతాడా అనీ ద్రోణుడు ద్రుపదుణ్ణి అర్థించాడు. అప్పుడు మహారాజైన ద్రుపదుడు. 'తారతమ్యం తెలుసుకోకుండా మాటాడుతున్నావు. పరమ దరిద్రుడివి నువ్వు మహారాజుని నేను. నాకూ నీకూ స్నేహమేమిటి పోరా' అని తూలనాడాడు ఐశ్వర్యగర్వంతో. దానికి ఈనాడు ద్రోణుడు జవాబు చెబుతున్నాడు. ఓహో ద్రుపద మహారాజులా? వీరు? మహారాజత్వం మాసిపోయినట్టుందే ఇంత దిగిపోయారేమిటి బలే' - అని హాస్యమాడి అధిక్షేపించాడు. ఏ ఘట్టంలో నైనా సరే నన్నపార్యుని హాస్యం అంతర్నాళాలకు సూదిపోటు పొడిచినట్టుంటుంది. స్థూల దృష్టిలో సున్నితంగానూ, సూక్ష్మ విచారణలో చురుకుగానూ తగిలే హాస్యం ప్రకటించడములో నన్నయ సిద్ధహస్తుడు.

విచిత్రవీర్యుడు రాజకార్యాల ప్రసక్తి వర్జించి సంతత కామోపభోగాలతో కాలక్షేపం చేయడం వల్ల క్షయరోగి అయి చనిపోయాడు. దీనిని నన్నయ-

*రాజయక్ష్మ బాధితుడయి దేవలోక*
*సుదతీ ప్రియుడయ్యె విచిత్రవీర్యుడున్*

అని అంటాడు. చచ్చిపోయాడని వాచ్యంగా అనడు. ఐహిక కామ వాంఛతో తృప్తి తీరక దేవలోకంలో ఉన్న సుదతులకు ప్రియుడయాడంటాడు. రాజై పట్టం గట్టుకొన్నాక ప్రజాక్షేమం కోసం రాజకార్యాలు పరిశీలించి పరిపాలన చేయడం వాని విధి. అది మానేసి కామదాసుడై రోగి అయి చచ్చాడు. దానిని అవహేళన పూర్వకంగా సూచిస్తున్నాడు శబ్దశాసనుడు.

బకాసుర వధ ఘట్టములో బ్రాహ్మణ వేషాలతో నివసిస్తున్నారు పాండవులు. వారున్న ఇంటి యజమాని వంతు వచ్చింది. బకాసురుడికి ఆనాడు ఆహారంగా ఎవరో ఒకరు వెళ్ళాలి. తల్లి, తండ్రి, కూతురు, చిన్నకొడుకు-ఇది వారి కుటుంబం. నేనంటే నేను అని పెద్దవాళ్ళు ముగ్గురూ వాదించుకొంటున్నారు. ఆ సందర్భంలో అవ్యక్త వచనుడైన పిల్లవాడు తల్లిదండ్రులకు, అక్కకూ, కన్నీళ్ళూ తుడుస్తూ-

*కొండుక కోల చేతబట్టుకొని*
*ఏన రక్కసు గిట్టి చంపి*
*చులకవత్తు మీరేడ్వగా వలదనుచు*
*కలయ నూరార్చె తన తొక్కు పలుకు లొప్ప*

దానితో (వాడి మాటలు విని) వాళ్ళ యేడుపు పోయింది. బకాసురుణ్ణి చంపడానికి ఒక చిన్న కర్ర పట్టుకొని వాడు వెళ్ళి చంపి వస్తాడట. ఏమిటో అనుకొన్నాడు వాడు. 'పాము పాము' అని పెద్దవాళ్ళు గాభరా పడుతూ ఉంటే 'ఏదీ నేను చంపేస్తానూ' అంటాడు అయిదారేళ్ళ వయసువాడు. చేపాటి కర్రతో పరుగెత్తుతాడు. చూచే వారికందరికీ వింతగానూ నవ్వుగానూ ఉంటుంది.

ఇలాటి భావాలు వెల్లడించే ఘట్టాలలో కూడా నన్నయ ఎదురులేని వ్యాఖ్యాతగా కనబడతాడు. జీవితములో సముద్ర తరంగాల వలె రేగే బాధలు అనేకం ఉంటాయి. వాటి వల్ల మనస్సు బరువెక్కి సర్వేంద్రియాలకూ సంకెల వేసినట్టు చలనం లేకుండా అయి ఏదో బరువు తలకెత్తినట్టు ఉంటుంది. ఆ బరువును ఇట్టే దింపడానికి మందు హాస్యం. మనస్సుకి వికాసం కలిగించేది హాస్యం.

సంఘములో, నిత్యజీవితంలో తెలిసి, తెలియక వస్తూన్న దురాచారాలనూ, దుష్టబంధాలనూ రూపుమాపి విడగొట్టడానికి హాస్యం ఎంతో ఉపయోగపడుతుంది. కాని దానిని విరివిగా ఉపయోగించి జీవితంలో చైతన్యాన్ని సమగ్రంగా కలిగించే విధానంలో గ్రంధాలు తెలుగులో అట్టే విలువడలేదు. ఎక్కడోనాటా నూటా ఆయా సందర్భాలలో ఒకటి రెండు పద్యాలలో వెక్కిరిస్తున్నట్లు

ముడి పెట్టినవి తప్ప హాస్యాన్ని అంగిరసముగా చేసికొని ఆవిర్భ వించిన కావ్యాలు లేవు.

నన్నెచోడుని కుమారసంభవములో దక్షాధ్వర ధ్వసం పట్టులో కొంత హస్యం గోచరిస్తుంది. రుద్రుని సైన్యాలు యజ్ఞ వాటికను ధ్వంసంచేసి దేవతాబృందాన్ని చీకాకుపరచిన ఘట్టం చదువుతూ ఉంటే పకాలున నవ్వువస్తుంది. ప్రమథ గణాల బారి నుండి తప్పించుకోవాలని బ్రహ్మ తన వాహనమైన హంసను అధి రోహించబోయి భయంతో నేల మీద పడిపోయాడు. అప్పుడు హంస తామరతూడుని కరిచి పట్టుకున్నట్టు బ్రహ్మను పట్టుకుని పరుగెత్తిందిట.

*వాహనంబు నెక్కి వచ్చి భయంబున*
*వడకి నేలఁ బడ్డ వనజగర్భుఁ*
*గమిచికొని మరాళకము వాఱెఁ*
*జెందమ్మి కరచికొని రయమునఁ బరచినట్లు*

విష్ణువు గరుత్మంతుని కౌగిలించుకొని దాని కాళ్ళూ వేళ్ళూ పట్టు కొని ఇంటికి పారిపోయాడంటాడు.

*గరుడి నడుము మెడయు కాలును కేలును,*
*ఇఱికికొనుచు చక్రి వెఱచి పఱచె*

కుబేరుడు నరవాహనుడు. ప్రమథగణాల బాధ తప్పించుకొనేం దుకు ఆయనగారు పడ్డ పాట్లు -

*తన యెక్కిన మానిసిఁ దా*
*ననయము నెక్కంగ మరచి యాతనిఁ దన మూ*
*పున నిడికొని పఱచె భయం*
*బున ధనపతి తన్నుఁ బిరుద భూతములార్చస్*

తన వాహనమైన మనిషి మీద తాను కూర్చోడానికి బదులు తన మీద వాణ్ణి ఎక్కించుకొని పారిపోయాడు. ప్రమథ గణాలు 'ఓ' అని అరుస్తున్నాయి, వాడి తెలివితేటలు చూసి. అప్పుడు యుక్తా యుక్త జ్ఞానం ఎక్కడ వస్తుంది పాపం. తన బ్రతుకేమవుతుందోఅని కుబేరుడికి భయం. వాడి చేష్టమాత్రం మనకి నవ్వు పుట్టిస్తుంది. ఈలాగే ఒక్కొక్క దిక్పతి పొందిన అవస్థను కవి బీభత్సంగా వర్ణిం చినా అది తాత్కాలిక వర్ణనలో హాస్య భంగిమనే సూచిస్తూంది.

విరాటపర్వంలో కీచకునివల్ల జరిగిన అవమానాన్ని సైరం ధ్రి వేషంలో ఉన్న ద్రౌపది కొలువుకు వచ్చి విరటునితో మొరపెట్టు కుంటుంది. ఆ సమయంలో కంకుభట్టయివున్న ధర్మరాజు 'సభలో ఇల్లాలు ఇంతసేపు మాటాడడం, ఎదిరించడం తగునా? చాలు వెళ్ళూ' అంటా డు. సైరంధ్రి వినలేదు కంకుభట్టుకి కోపం వచ్చి

*పలు వోకలఁ బోవుచు వి*
*చ్చలవిడి నాట్యంబు సూపు చాడ్పున నిచటం*
*గులసతుల గఱువ చందము*
*దొలగక నిట్టునికి దగునె తోయజవదనా*

అని ఆక్షేపించాడు. అప్పుడు సైరంధ్రి అన్న మాటలు చురుక్కున తగిలే హాస్యపు పోటులే.

*నాదు వల్లభుండు నటుడింత నిక్కంబు*
*పెద్దవారియట్ల పిన్న వారు. కొన పతుల*
*విధము కాకయే శైలూషి గాననంగ రాదు*

అంతేకాదు. '*జూదరి యాలికి గఱువ తనం టెక్కడిదయ్యా*' అంటుంది. ఒక్క పంక్తిలో తిక్కన తన అసాధారణమైన హాస్య రేఖా చిత్రం చూపి కవిబ్రహ్మ అయ్యాడు. రానురాను ప్రబంధ యుగం అవతరించి హాస్యానికి స్థానం లేకుండా చేసుకొంది. ప్రాచీన కావ్యా లలో ఈ మాత్రమేనా హాస్యానికి తావుందిగాని తరువాత వానిలో


AAA CHECKER



Airport taxi & Limo Service
CALL (732) 486-5161; (732) 689-0161
WWW.AAACHECKER.COM
aaachecker@gmail.com
Pickup / drop-off to EWR, JFK and LaGuardia
(Telugu speaking drivers available - 10 % discount for TFAS members)

ఆ ప్రసంగానికే నెలవు లేదు.

శ్రీనాథుని కావ్యాలలో ప్రత్యేకించి హాస్యానికి స్థానం కనబడదు గాని అతని చాటువులలో కొంత సున్నితమైన హాస్యం కనబడుతుం ది. ముందే చెప్పాను ఆక్షేపణలో, సంస్కార పక్షంలో చెప్పిన దానిలో హాస్యానికి తావు ఉంటుందని. శ్రీనాథుడు పల్నాటిని ఉద్దేశించి చెప్పి న పద్యాలలో ఆ ధోరణి కొంత కనపడుతుంది.

*రసికుడు పోవడు పల్నా*

*డెసగంగా రంభయైన ఏకులు వడకున్*

*వసుధేశుడైన దున్ను ను*

*కుసుమాస్త్రుండైన జొన్న కూడే కుడుచున్*

*దోసెడు కొంపలో పసుల*

*త్రొక్కిడి మంచము దూడరేణమున్*

*పాసిన వంటకంబు పసి*

*బాలుర శౌచము విస్తరాకులున్*

*మాసిన గుడ్డలున్ తలకు*

*మాసిన ముండలు వంట కుండలున్*

*రాసెడు కట్టెలున్ తల్ప*

*రాదు పురోహితు నింటి కృత్యముల్*

పలనాడు అంటే ఆ నాడు శ్రీనాథుడు తనకు కావలసిన భోగాలన్నీ ఇట్టే లభించె సీమనుకొని వెళ్ళాడు. అవి యేవీ లేవు. చీకాకు పేసి ఆ చీదర మీద ఇలా ఏడ్చి ఉంటాడు. పాపం!

*గరళము మ్రింగితి నంచున్*

*పురహర! గర్వింపబోకు*

*పో పో పో! నీ*

*బిరుదింక గానవచ్చెడు*

*మెరసెడి రేనాట జొన్న మెతుకులు తినుమీ*

కొండవీడులో గాడిద నుద్దేశించి అక్కడి చిల్లర కవులను నవ్వుల పాలు చేశాడు.

*గాడిద! నీవునున్ కవివి*

*కావుగదా! ఇట కొండవీడులో*

అని ఎంత గడుగాయితనం ఇది.

*వెల్లుల్లిం దిలపిషమున్ మెసవితిన్*

*విశ్వస్త వడ్డింపగా*

అన్నాదు కన్నడ దేశసంచారంలో ఒక యింట విందారగించిన సందర్భంలో. అసలే ఇది తెలక పిండి గుండ. దానిలో వెల్లుల్లి కలిసింది. రుచికైతే బాగానే ఉంటుంది గాని పరమ శివభక్తుని కది వెగటుగా తోచినట్టుంది. దానికి తోడు గాజుల చేయి కాదు వడ్డించింది. విశ్వస్థ. కవి సార్వభౌముని అవస్థ ఏమి చెప్పడం.

తెనాలి రామకృష్ణుణ్ణి హాస్యకవిగా చెప్పుకుంటారే గాని అంత రసవంతమైన హాస్యం ఆయన కృతులలో కనపడదు. ***'అమవస నిసి'*** అన్న మాట ***'అలసని పెదనా'*** ఇత్యాది పద్యాలు ఎవడో కల్పించినవిగాని చరిత్రాధారాన్ని బలపరచేవి కావు. కాదు పోదంటె పాండురంగ మహాత్మ్యంలో నిగమశర్మోపాఖ్యానం లో సారస్యం తీస్తే అక్క బోధలో కొంత ఆక్షేప గర్భమైన హాస్యం స్ఫురిస్తుందేమో; శీలం పిల్లి శీలమనీ, చదువులు చిలకల చదువులనీ అన్నది అక్క నిగమశర్మని-అంతే. దానికి తార్కాణంగా వాడు రాత్రి అందరూ నిద్రిస్తూ ఉంటే బోధ చేసిన అక్క ముక్కుపుడకతో సహా నగలన్నీ ఒలిచి పట్టుకుపోయాడు. వాని ప్రవృత్తి మాత్రం హాస్యాన్ని సూచిస్తుంది. తుంటరితనానికి అది జయ పతాక. ఈ నిగమశర్మోపాఖ్యానాన్ని దృష్టిలో పెట్టుకొని కందుకూరి రుద్రయ్య నిరంకుశోపాఖ్యానం అనే నాలుగాశ్వాసాల కావ్యం వ్రాసి అక్కడక్కడ చక్కని హాస్యం సూచించాడు. నిగమశర్మ ప్రవృత్తికీ నిరంకుశుని ప్రవృత్తికీ సాపత్యం సరిపోవడమే కాక కొన్ని గుణాలలో నిరంకుశుడు నిగమశర్మకి ఒక మెట్టు పైన కూర్చున్నట్టు కనబడతాడు.

వేశ్యమాత పెట్టిన చకారగుళ్ళు తృప్తిగా తిని తల బరువెక్కి నిరంకుశుడు అడవికి పోయాడు. అక్కడ ఒక శివలింగము కనబడ్డది. నిరంకుశుడు ఆ శివలింగాన్ని చూచి

*నా తోడుతన్*

*సొగటాలాడెదవే నవేందుకుసుమ*

*స్తోతవ్య జూటాంతికా!*

అని సంబోధించి జూదరులలో తాను అగ్రణినని బిరుదు మాటలాడుతాడు కొంగున మూట గట్టుకొన్న సొగటాలు తీసి గెల్చిన వాడికి ఓడిన వాడు లంజను తెచ్చి యివ్వాలని పందెం పెట్టి లింగం వంతు


Balaji Flowers Usa
Flowers:
Rose Garlands
Lilly Garlands
Milni & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Handings & Thorons
Barat & Engagement Garlands
Garlands Made in USA
Wedding Items:
Wedding Items
Rose Garlands
Lilly Garlands
Barat & Engagement Garlands
Mini & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Hangings & Thorons
Pooja Items:
Pooja Garlands
Pooja Flowers
Homan Items
Gift Items
Pooja Leaves
Other Wedding Items
Temple Garlands
Snacks
180 Talmadge Road Edison NJ 08817
(Inside IGO Indian Grocery Outlet)
Phone: 848-666-1080
www.balajiflowersusa.com


CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

కూడా తానే నొగటాలాడి దైవగతి వల్ల తానే గెలిచాడు. గెలిచినందుకు దేవవేశ్య అయిన రంభను తెచ్చి యిమ్మన్నాడు. ఎంతకీ లింగం జవాబివ్వదు. దాని మీద అనిరంకుశుడికి కోపం వచ్చి

*తగునె పన్ని దమీక యీ గతిఁ*

*దప్పు మౌనముఁ దాల్పఁగాఁ*

*దగునె నీకును నాకు బెద్దల*

*దండఁ బెటెదఁ జండినై*

*గగనకేశ! యటంచు జందురు కావిసెలు గళంబునన్*

*వొగడ దండయొనర్చెనా విట*

*భూసురాగ్రణి దిట్టయై*

తన గుడ్డ తీసి ఈశ్వర లింగానికి చుట్టి పెద్దల దగ్గర తగవు పెడతాను రమ్మని లాగుతాడు. చక్కని తగవు. విటుని దుర్మార్గానాన్ని వెల్లడించే హాస్య గర్భితమైన ఆక్షేపణ ఇది.

సారంగు తమ్మయ్య వైజయింతీ విలాసంలో దేవదేవి విప్రనారాయణుని వశపరుచుకొన్న సందర్భంలో అతి సుకుమారమైన హాస్యం సవరించాడు. దేవదేవి నిట్టూర్పులలో, వాలుచూపులలో, జాలిమాటలలో, పైటఊపులలో తమ్మయ్య శృంగారానికి చేయూత ఇచ్చిన హాస్యం సువర్ణ లేపనంలాగే భాసిస్తూంది. దేవదేవి మధుర వాణులు విప్రనారాయణుని దర్శించి నమస్కరించగా.

*చందురుఁ గను నరవిందము*

*చందంబున మోము వంచి సమ్యమి కులసం*

*క్రందనుఁ డారామద్రుమ*

*బృందము నడుచక్కిని*

కిమ్మనకుండా పోయాడు. ఆ దశ చూసి ఇతడు చాలా గొప్పవాడే అన్నది మధురవాణి. దేవదేవి అందుకు ఒప్పుకోక

*ఇటు వంటయ్యలు కారా*

*చిటుకుమవక యుండ సందెచీకటి వేళన్*

*ఘటచేటీ విటులై యి*

*క్కటకంబున తిరుగువారు కంజదళాక్షీ!*

*కదిపి చూడ ఘోటక బ్రహ్మచర్యంబు*

*పింగళాజపంబు పిల్లి శీల*

*మజగరోపవాస మల బక ధ్యానంబు*

*నక్క వినయమిట్టి నయము లెల్ల*

అని హేళన చేసింది. తానన్న మాటే అయింది. '***వేశ్యా సాహవాసాలు శ్రీ వైష్ణవులకు తగునా? కొమ్మా! ఆవల మమ్ము లోకులేమంటారో*** అని దేవదేవి సేవకు అనుమానించిన మహనీయుడు కాలు జార్చాడు.

శిరసు పై పేను పొడగన్న చేరబోయి హింస సేయకుమని చేతికిచ్చే పరిస్థితిలోకి డేకింది. వజ్రపంజర విభమైన వాని సద్భావం లోహమై, గ్రావమై, ధృఢదారువై, తరుణవృక్షమై, ఫలప్రాయమై, పూవై. దానిలో మకరందమై, పోనుపోను నీళ్ళ కంటెనూ పల్చనై కరిగి పోయింది. ఒక్కడికే కాలు చాచి పరుండడానికి చాలని కుటీరం వర్షం పడిన నాటి రాత్రి దేవదేవికీ, విప్రనారాయణునికీ కూడా శరణ్యమైంది. అవుతుంది మరి

*అయ్యెడ మిక్కిలి శైత్యం*

*బియ్యెడ కేతెమ్ము నీవు నింతీ!*

అని ప్రియురాలిని నోరారా, మనసారా పిల్చి దాపునకు చేర్చుకొన్నాడా బోడి దాసరయ్య - 'రంగ రంగా' అని రంగనాథ స్మరణమే జీవిత పరమార్థంగా ఇనప కచ్చడం కట్టుకొన్న వాడు విటజనోచ్ఛిష్టయైన ఆ కుటిలవేశ్యను అంటుకొని బ్రాహ్మణ్య మంటు చేశాడంటాడు తమ్మయ్య.

రాను రాను హాస్యాన్ని తీవ్రంగానూ, మృదువుగానూ చెప్పీ చెప్పకుండా తన రచనలో నీరుపోసి పెంచినవాడు వేమన్న కులమతాచారాలను విమర్శిస్తూ దంభ వేషాలను ఆక్షేపిస్తూ తిట్టులో నవ్వు పుట్టించిన దిట్ట వేమన యోగి.

*పుణ్యక్షేత్రాలకు పోయి బుఱ్ఱ గొరిగించుకొన్న వారికి -*

*మంత్ర జలము కన్న మంగలి జలమెచ్చు*

అని బోధ చేస్తున్నాడు.

*గొడ్డుటావు బిదుక కుండ గొంపోయిన*

*పాల నీదు పండ్లు రాలదన్ను*

అని చివరిచరణంలో ***లోభివానినడుగ లాభంబు లేదయా*** అంటాడు.

మోక్షానికి పోతే మొసలెత్తుకపోయిందంటారు. గుహలలోకి పోయి జపంచేయబోతే పులి ప్రత్యక్షమై మోక్షం సునాయాసంగా ఇస్తుందన్నాడు వేమన్న - మోక్షమే కదా కావలసింది జీవికి - తఱచి చదవవలసే రచన వేమన శతకం. హాస్యంకోసం ప్రాచీన కవుల గ్రంధాలు స్థాలీపులాక న్యాయంగా ఇంతవరకూ స్పృశించా

ము. ఇటీవలివారిలో వారి జీవితాలకు సంబంధించే ముచ్చటలు కొంచెం అనుకుందాము.

వీరేశలింగంగారి ప్రహసనాలూ, పానుగంటివారి సాక్షి వ్యాసాలు కొంచెం కరకుగానూ, అక్కడక్కడ చాదస్తంగానూ ఉన్నా హాస్యరస ప్రధానములైన రచనలుగా వినోదానికి ఎన్నుకోవచ్చు.

తెలుగులో గ్రంథాలు వ్రాయకపోయినా నడిమింటి సర్వమంగళేశ్వర శాస్త్రులుగారు సరసంగా మాట్లాడే కవి అని ప్రసిద్ధి. చెల్లెలూ, తానూ భోగి పండుగకు అత్తవారింటికి వెళ్ళారట. తెల్లవారిన తరువాత చెల్లెలు వరహాకుంచెతో నగలు తోముకుంటూంది. శాస్త్రిగారి వదిన గారు ఆమెను చూచి ' వదినే పందివా? ఏదుపందివా? అడివి పందివా?' అని అడిగిందట. శాస్త్రిగారి చెల్లెలు కొంచం బొద్దుగా ఉంటుంది. అందుకు ఆవిడ హాస్యమాడింది. అక్కడికి పలుదోము పుడక కోసం వచ్చిన శాస్త్రులు గారు 'పందివో, ఏదు పందివో, అడివి పందివో తెలియదుగానీ మొత్తం మీద పందివే' అన్నారట. చటుక్కున వదినె గారు లోపలికి పోయారట. వరహాకుంచె ఏ పంది రోమంతో కట్టారనే ప్రశ్న చమత్కరించ బోయి వదినెగారు పొందిన జవాబిది.

శాస్త్రులుగారు వామనావతారం, కొంచెం పొట్టి వారు. వడ్డన బంతి జరిగింది. వదినగారు తెలిసే ఆకుకొసను కందకూర వడ్డించారు. కందకూరంటే శాస్త్రులుగారికి మహా ప్రీతి. చూస్తూ కూర్చున్నారు. అప్పుడు వదినగారు ' ఏమిటి మరిదిగారు అలా కూర్చున్నారు? ఆ కందకా?' అని అడిగారట. 'ఔను వదినే! ఆ కందకే' అన్నారట. 'సరేలెండ'ని మళ్ళీ ఇంత కూర తెచ్చి అందేట్టు వేశారట ఆమె.

శాస్త్రులుగారు జగన్నాథస్వామి దర్శనానికి పూరీ క్షేత్రానికి వెళ్ళారు. స్వయం పాకం చేసుకొని మఱ్ఱాకుల విస్తరిలో భోజనం చేస్తున్నారు. ఆ సమయంలో పెద్ద పండా వచ్చి 'ఏమిటి శాస్త్రులు గారు! అన్నీ తెలిసిన పెద్దలు తమరు. ఎంత అఘాయిత్యప్పని చేస్తున్నారు? మా అవతారం పండుకొనే మఱ్ఱాకును ఉచ్చిష్టం చేశేసేరా? అని ఆక్షేపించాడు. చటుక్కున శాస్త్రులుగారు. 'భయపడకండి. మీరు చేసే దాని కంటె నేను చేసేదానిలో విచారించవలసినది లేదు. నేను మీ అవతారం పాన్పును ఉచ్చిష్టం చేశానే కాని మీరు



అవతారాలకు అవతారాలనే మింగేస్తున్నారుగా' అన్నారు నదురు బెదురు లేకుండా. ఆ దెబ్బతో పెద్ద పండా తల దిమ్మంది. మరి కంటి చూపుకి అనకుండా ఏష్యం అయిపోయాడు. ఈ శాస్త్రులు గారు వ్రాసినదే సమాస కుసుమావళి. సంస్కృతం ఏ మాత్రం చది విన తెలుగువారికైనా అది సుపరిచితమే. దానిలో విఘ్నేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ శాస్త్రులుగరు సహజ హాస్యప్రియత్వమును చమత్కారంగా వెలిబుచ్చారు.

*భూనాయకం వా ధననాయకం వా*

*భజన్ భువం వా ధనమేతి లోకే*

*తద్విఘ్న నాథం న భజామి కింతు*

*సహస్రశస్తం ప్రణమామి నిత్యం*

లోకంలో భూనాయకుణ్ణిగాని, ధన నాయకుణ్ణిగాని భజిస్తే భూమి నిగాని ధనమును గాని పొందుతాడు. అందువల్ల విఘ్ననాధుణ్ణి నేను భజించను. వేయి విధాలా వానికి మ్రొక్కులు మాత్రం చెల్లిం చుకొంటాను. అంటారు శాస్త్రులుగారు. విఘ్ననాయకుణ్ణి సేవిస్తే విఘ్నాలు వస్తాయని చమత్కృతి.

అడిదం సూరకవి కూడా ఈ ధోరణి కలవాడే అని అంటారు. ఒకనాడు సూరకవిగారి భార్య, భర్తను చూసి 'ఏమండీ మన అబ్బాయి మీద ఒక పద్యం చెప్పరూ!' అని అడిగింది. అబ్బాయి పేరు బాచన. బాచన్న అనేది ముద్దుపేరు. ఈ బాచన్నే శుద్ధాంధ్ర రామాయణం వ్రాసిన బాలభాస్కరుడు. వెంటనే చెప్పాడు సూర కవి.

*బాచా బూచుల లోపల*

*బాచన్నే పెద్ద బూచి భావింపంగన్*

*బూచంటె రాత్రి వెఱుతురు*

*బాచన్న చూచి పట్టపగలే వెఱతుర్*

అని చదివాడు. అంటే బూచిని చూసి రాత్రి మాత్రమే భయ పడతారు. బాచనను చూస్తే పగలు కూడా భయపడతారు కాబట్టి బాచనే పెద్ద బూచి అని. కొడుకు అంత చక్కని వాడట.

రఘువంశాది కావ్యాలకు వ్యాఖ్యానం వ్రాసి ఆ సేతుహి మాచలం పేరు పొందిన ప్రతిభాశాలి మల్లినాథ సూరిని ఒకనాడు భార్య 'ఏమండీ! నా మీద ఒక శ్లోకం చెప్పరూ' అని అడుగగా వెంటనే 'ఇదుగో చెబుతున్నాను విను' అని

*తంత్రిణీ దళ విశాల లోచనా*

*నింబపల్లవ సమాన కుంతలా*

*మేరు మందర సమాన మధ్యమా*

*మల్లినాథ గృహిణీ విరాజతే*

అని చదివాడట. చింతాకుల వలె వెడల్పయిన కళ్ళు, వేప చిగుళ్ళకు సాటి వచ్చే కురులు, మేరు మందర పర్వతాలను పోలిన నడుము కలదై మల్లినాథుని యిల్లాలు విరాజిల్లుతూంది. ఆ


**With Best Compliments from:**

**Cosmic**
Stone & Tile Distributors

**502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901**
**Tel: (732) 937 5400 Fax: (732) 937 6969** www.cosmicstone.com

***Wholesale distributors of:***

***Slabs & Tiles:***
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

***Tiles:***
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

*New Jersey's Sole Distributor for:*
**SILESTONE**
*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*

యిల్లాలు ఇది విని ఎట్లా సహించిందో గాని ఈ రోజుల్లో అయితేనా.

ప్రస్తావికంగా చెప్పినదే అయినా తిరుపతి వెంకట కవుల లో ఒకరైన తిరుపతి శాస్త్రిగారు చెప్పిన ఈ పద్యం ఎంతో గంభీర మైన అర్థాన్ని చెబుతూ పక్కున నవ్విస్తుంది.

*మును సౌగంధిక పుష్పముస్ గొనగ*
*భీముండేడ్తెరం బోవు ట్రో*
*వను సాక్షాత్కృతి చేసి ఖడ్గమృగముస్*
*వారింపగా నంజనా*
*తనయుండెక్కుడు పేర్మి నిచ్చిన పదార్థంబే*
*సుమా యీ పయిస్*
*జనువా డార్జనసేయు వెంకటకవీ!*
*సారస్య మట్లుండుటస్*

ఈ పయిని లోకంలో సామరస్యమును బట్టి ఆర్జనకు పోతే వచ్చేది వెంద్రుకలే అనే భావాన్ని శాస్త్రులుగారు ఇంత గంభీరధ్వనితో చెప్పారు. చాలా శ్రమపడి హాస్యరసం పోషించి వ్రాయాలనే సదుద్దే శం గల ప్రతిభావంతులున్నా అలాంటి గ్రంథాలు చాలా చాలా యే మిటి ... వేళ్ళ మీద చెప్పాలన్నా అట్టే లేవు.

కూచిమంచి జగ్గకవి చంద్రరేఖా విలాపం తిట్టు కవిత్వంగా పొందిన పేరు బాగానే ఉంది. అందులో హాస్యం లేకపోలేదు. కాని దానిని ప్రమాణగ్రంథంగా పండితులు అంగీకరించినట్టు కనుపట్టదు. ఏమైనా హాస్యం ప్రధాన రసంగా ఉద్భవిల్లవలసే కథా వస్తువును తీసుకొని కావ్యాలు ప్రత్యేకం వ్రాయవలసే అవసరం ఎంతైనా ఉంది. కాని అది మాటలతో అయే పని మాత్రం కాదు.

(ఆంధ్రపత్రిక సౌజన్యంతో)

## ప్రయాణం

శ్రీమతి బలభద్రపాత్రుని రమణి, హైదారాబాద్ (ఇండియా)

ఇంకా నిద్రమత్తు నా కళ్ళనుండి తొలిగిపోకముందే గదిలో కి వచ్చిన పనిమనిషి చెప్పింది "బాపయ్య వచ్చాడమ్మా!" అని.

నాకెంతో చిరాగ్గా అనిపించింది. ఆదివారం నిద్ర ఎంతో వి లువైనది. ఎంతో సుఖమైనది. వారంరోజులూ కాలేజీలో లెక్చర్లూ, స్టూడెంట్లు, పైనుండి వచ్చే నోటీసులతో అలసిపోయి వున్న శరీరం ఆశగా శనివారం సాయంత్రం కోసం ఎదురు చూస్తుంది. పిల్లలతో కలిసి కాసేపు సరదాగా గడపటానికీ, టీవీ చూడడానికి, కుక్కపిల్ల తో గడపటానికీ, తోటలోని గులాబీలని పలకరించడానికీ, హాయిగా పుస్తకం చదువుకుంటూ అర్ధరాత్రి దాకా మేల్కొని ఆ తర్వాత సుఖ మైన నిద్రలోకి ఒరిగిపోయి ఆదివారం ఆలశ్యంగా లేవడానికీ ఈ తనువు తహతహలాడ్తుంది అంటే అతిశయోక్తి కాదు!

ఇంతటి సుఖాన్నీ, శాంతినీ నాకు లేకుండా చేసిన ఆ బాపయ్య నాకు యముడిలా తోచాడు.

"కుర్చోమను...వస్తాను!" అని మళ్ళీ గట్టిగా దిండుని పట్టుకుని కళ్ళు మూసుకుని పడుకున్నాను.

"ఇంక లే... బాపయ్య వచ్చాడు" అంటూ మా శ్రీవారు వచ్చారు.

"నీకోసం ప్రధానమంత్రి వెయిట్ చేస్తున్నాడు" అన్నట్లుగా ఆయన చెప్పడం నాకు ఇంకా చిరాకు తెప్పించింది.

అసలీ బాపయ్యని రెండునెలలకో మూడునెలలకో ఒక సారి ఎవరు రమ్మన్నారూ అంటూ విసుక్కున్నాను. బాపయ్య మా అమ్మమ్మగారి ఊళ్ళో మా పొలంలో పనిచేసిన రైతు. అతని భార్య ఇంట్లో పనుల్లో చేదోడువాదోడుగా వుండేది. మా పెద్దమ్మలూ, అమ్మా, అందరం పెళ్లి అయి పట్నాలు వచ్చేసినా మా అమ్మమ్మ తన ఊరినీ, తాతయ్య జ్ఞాపకాలతో వుండే ఆ ఇంటినీ వదిలిపెట్టి రావడానికి ఒప్పుకోలేదు. బాపయ్యా, అతని భార్య శాంతమ్మ అమ్మమ్మని కనిపెట్టుకుని వుండేవారు. అమ్మమ్మ ఎప్పుడైనా పండగలకీ, వేడుకలకీ మా ఇంటికి వస్తోందంటే నేనూ, అన్నయ్య ఆశగా ఎదురు చూసేవాళ్ళం. మాకు ఇక్కడ క్యాడ్ బరీస్-లూ, ఐస్ క్రీం-లే కానీ ఆవిడ తెచ్చేలాంటి జీళ్ళు, కొబ్బరిలౌజులూ, పప్పు చెక్కలూ దొరికేవికావు. బాపయ్య మరచెంబులో తెచ్చే జున్ను పాలకోసం అమ్మా ఎదురుచూసేది.

"ఇది మా మచ్చావు గౌరి ఇచ్చిన జున్ను...చూసారా ఎంత రుచిగా వుందో!" అని మురిసిపోయేది.

శలవలకి అమ్మమ్మగారి ఇంటికి వెళ్ళినప్పుడు పున్నాగ చెట్టు క్రిందమంచం వాల్చుకుని పడుకుని, వాటి కాడల్లో 'వూ ... వూ ... అని సన్నాయి వూదటం మాకు సరదాగా వుండేది. వసారాలో వున్నతూగుటుయ్యాల్లో "నేనంటే ....నేనని" నేనూ, అన్నయ్యా పోట్లాడుకుని పడుకునేవాళ్ళం.

శాంతమ్మ వెన్న చిలుకుతుంటే ఆశ్చర్యంగా వుండేది. కుండ బోర్లించి పూతరేకులు వేస్తుంటే కళ్ళు విప్పార్చి చూసే వాళ్ళం. రాత్రుళ్ళు ఆరుబయట వెన్నకాచిన నెయ్యి వేసి కంది పచ్చడీ, అన్నంలో పచ్చిపులుసు నంచి పెడ్తూ అమ్మమ్మ కాశీ మజిలీకథలు చెప్తుంటే చెవులు దోరపెట్టుకుని వినేవాళ్ళం. బాపయ్యతో కాలవకి వెళ్లి ఈత కొడ్తాం అని పేచీలు పెట్టేవాళ్ళం. చిన్నచిన్న గాలాలు తయారుచేసిచ్చి చేపలు పట్టించేవాడు. బండి కట్టి జాతరకి తీసుకెళ్ళేవాడు. దారంతా గతుకులు...అమ్మ విసుక్కునేదిగానీ మాకు మంచి ఉత్సాహంగా వుండేది! నాన్న గారు మాత్రం ఆ ఎర్రబస్సులోపడి అక్కడి నుండి ఆ మట్టిరోడ్డుమీద జట్కా బండీలో చేసే ప్రయాణం నాకొద్దు అని నిర్మొహమాటంగా చెప్పేసేవారు. రానురాను మా బడిలో క్లాసులు పెరగడంతో అమ్మ మ్మగారి ఊరి ప్రయాణం తగ్గిపోయింది. ఎప్పుడైనా వచ్చే అమ్మ మ్మ కూడా మంచాన పడింది.

అప్పుడుకూడా కూతుళ్ళు పిలిస్తే రావడానికి ఒప్పుకోలే దు. బాపయ్యా, శాంతమ్మలే సేవ చేసారు. ఆ ఇల్లూ, చిన్న తోటా వాళ్ళ పేరునే రాసి ఇవ్వమని కూతుళ్ళు చెప్పేశారు. అది అమ్మితే అప్పుడు ముప్పై వేలైనా రావు. అలా అని వుంచుకుంటే సిటీల్లో స్థిరపడిన వీళ్లవరికీ వెళ్లి వుండే ఉద్దేశ్యమూ లేదు. అందుకే బాప య్య అదృష్టవంతుడు  అంటుండేవారు నాన్నగారు.

"మరి చూసిందీ వాడేగా " అని అమ్మ వుడుక్కునేది.

"పెద్దావిడ మన దగ్గరికి వచ్చివుంటే చూసుకునేవాళ్ళం కాదా!" అనేవారు నాన్నగారు.

"ఈ ఇరుకు ఇళ్ళలో, హడావిడి జీవితాల్లో ఆవిడ ఇమడలేకపోయేది లేండి. ప్రొద్దుటే తులసిపుజా, సాయంత్రాలు పురాణ పఠనాలూ తూ.చ. తప్పకుండా చేసేది. నాన్నగారు కట్టిం చిన ఆ ఇంట్లో తిరుగుతూ తిరుగుతూ ప్రశాంతంగా పోయింది. ఆఖరిరోజుల్లో కూడా మనమీద ఆధారపడలేదు. అంత మంచి చావు ఎవరికొస్తుంది?" అనేది అమ్మ.

ఆ మాట నిజం. అమ్మ కేన్సర్ తో చాలా కష్టపడి పోయిం ది. నాన్నగారు రాత్రింబగళ్ళూ సేవచేశారు.

మాకెవ్వరికీ శలవుల్లేక సేవ చేయడానికి కుదరలేదు. అమ్మ కోసం అమ్మమ్మ పోయాకకూడా వెన్నా, జున్నూ పట్టుకుని బాపయ్య రావడం మానలేదు. ఆస్పత్రికి కూడా వచ్చి "బుల్లె మ్మాయిగారికి నయం అయిపోతాది. మా ఊరి ఆంజనేయుడికి అప్పాలు పోసి వత్తన్నాను" అని ధైర్యం చెప్పేవాడు. అమ్మ పోయిన పుడు భార్యాభర్తలు ఇద్దరూ వచ్చి పొగిలిపొగిలి ఏడ్చారు.

ఒక వేలికి ఒక వేలు ఎడం అన్నట్లుగా బాపయ్యకి మా కుటుంబంతో వున్న అనుబంధం గురించి మా పిల్లలకి తెలీదు.

నీరుకావిరంగు పంచె కట్టుకుని, నెరిసిన గడ్డంతో, తలకి పాగా చుట్టుకుని చెప్పులు లేకుండా సత్తుకేనుతో వచ్చే బాపయ్య ని దూరంగా నిలబడి చేసేవారు మా పాపా, బాబూ.

"పాపమ్మా జీళ్ళు తెచ్చాను. నా దగ్గరకొస్తే ఇస్తా" అనే వాడు బోసినోటితో.

పాప తల అడ్డంగా వూపేది కానీ వెళ్ళేదికాదు. మా అన్నయ్య వాళ్ళు అమెరికాలో స్థిరపడిపోవడంతో వాళ్ళ పిల్లలకి బాపయ్య తెలీసే తెలీదు.

బాపయ్యకి పంచెలు కొనుక్కోమని నేను వందో రెండొం దలో చేతిలో పెట్టబోతే, "ఆడపిల్ల సొమ్ము పుట్టింటోళ్ళు తినకూడ దమ్మా" అని తీసుకునేవాడు కాదు. శాంతమ్మ పోయాక ఒంటరి వాడైపోయాడు. తోట అమ్మేద్దూ అంటే అమ్మో! పెద్దమ్మగారి ప్రాణా లన్నీ ఆ తోటలోనే వదిలి వెళ్ళారు అని అమ్మకుండా దానికి చాకిరీ చేస్తూనే వున్నాడు.

మా అబ్బాయి ఇంజనీరింగ్, అమ్మాయి మెడిసిన్-లో చేరారు. వాళ్లకి బాపయ్యతో మాట్లాడటం వినోదం. అతని అవివేకం, అమాయకత్వం చూసి నవ్వుకునేవారు.

"తాతా ... దిబ్బరొట్టె తింటావా?" అంటూ రమ్య చీజ్ బర్గర్ పెట్టేది. "లోపల కూరెట్టారా? ఇట్లా వుందే? ఎర్రగా మూకుడు

# తెలుగు కళా సమితి

## An Exciting Opportunity Exclusively for TFAS Youth Family members

TFAS has earned the honor and privilege to be approved as an Official Certifying Organization for **the US President's Volunteer Service Award** (see http://www.presidentialserviceawards.gov). Awardees will receive a personalized certificate, an official medallion and a congratulatory letter from the President of the United States.

We are opening up this opportunity to all TFAS Kids, Teens and Youth (05-25 years), for the Award year Dec 1st 2016 through Nov 30th 2017. Please sign up to volunteer with TFAS, at http://bit.ly/TFASYouthVolunteerApp

**Opportunities**

Volunteer opportunities are available before, during, and after Sankranthi, Trimurthy day, Ugadi, summer picnic, Sports and cultural competitions, Deepavali, and other events held by TFAS. They include help with organizing the event, on-stage performances during the event, contribution of articles to Telugu Jyothi; activities promoting Telugu language, Literature, Arts and Culture; and community welfare activities.

**Eligibility**

Applicants must be TFAS members, and self-certify that they meet all the PVSA volunteer eligibility criteria below and listed at https://www.presidentialserviceawards.gov/terms:

- ☐ Must be a United States citizen or lawfully admitted permanent resident of the United States.
- ☐ Must be 5 years of age or older at the time service hours are begun for participation in the PVSA program.
- ☐ Awards are issued for volunteer service only. Additional levels of participation with the organization, e.g., charitable support, are not a factor considered for the award.
- ☐ Hours for each award level must be completed within a 12-month time period.
- ☐ Must perform volunteer activities eligible for the award, except: political lobbying, religious instruction, conducting worship service, proselytizing, and serving only family members.
- ☐ Individuals conducting service that receive stipends do not qualify.
- ☐ Court ordered community service does not apply to PVSA service hours.
- ☐ Must not be under a criminal indictment or have been convicted of a felony.
- ☐ Failure to meet the criteria or to deceive a certifying organization with any of the requirements listed herein may result in revocation of the individual's award.

**Accumulation of Hours**

1. Achievement levels are as follows:

| HOURS BY AWARD | BRONZE | SILVER | GOLD |
|---|---|---|---|
| Kids (5-10) | 26 – 49 | 50 – 74 | 75 + |
| Teens (11–15) | 50 – 74 | 75 – 99 | 100 + |
| Young Adults (16-25) | 100 – 174 | 175 – 249 | 250 + |

2. The volunteer hours will be counted as follows
   a. All volunteer hours must be recorded with TFAS youth chair or designated representatives.
   b. Must volunteer or participate in a minimum of two TFAS events in the award year.
   c. Volunteer hours from other similar organizations will be accepted provided they are certified by an officer of that organization.
   d. Volunteer hours include actual participation time, preparation, reporting, and travel times.

For more details, please contact Youth Services Chair, Renu Tadepalli (848.248.7285, youth@tfas.net

తెలుగు కళా సమితి

## An Exciting Opportunity Exclusively for TFAS Youth Family members

- TFAS has earned the honor and privilege to be approved as an Official Certifying Organization for the US President's Volunteer Service Award
- Recipients will receive a personalized certificate, an official medallion and a congratulatory letter from the President of the United States.
- Hours are measured over a 12-month period and awards are designated based on cumulative volunteer hours.

| HOURS BY AWARD | BRONZE | SILVER | GOLD |
|---|---|---|---|
| Kids (5-10) | 26 – 49 | 50 – 74 | 75 + |
| Teens (11–15) | 50 – 74 | 75 – 99 | 100 + |
| Young Adults (16-25) | 100 – 174 | 175 – 249 | 250 + |



- Awards are issued for volunteer service only
- This opportunity is for TFAS Members only.
- Recipient(s) must be a United States citizen or a lawfully admitted permanent resident of the United States.

Please sign up to receive available volunteer opportunities.

For details, contact Youth Services Chair, Renu Tadepalli - 848.248.7285, youth@tfas.net

లో కాల్చొద్దూ. మీ అమ్మమ్మగారే సెయ్యాలి తల్లీ దిబ్బరొట్టె అంటే" అనేవాడు నాతో.

"బాపయ్య నెయ్యి వెయ్యి" అనడం పిల్లలకి చిన్నప్ప టినుండీ అలవాటయి పోయింది.

"బాపయ్యని ఇంక రావద్దను. దారి ఖర్చులకి యాభై రూపాయలు పైగా అవుతాయి. పైగా బోలెడు నడక. ఆ ముసలా డు నడుం ఒంగిపోయి నడిచివస్తుంటే చూస్తూ భరించటం కష్టంగా వుంది. ఏదైనా ఇస్తే సెంటిమెంటుకి పోయి తీసుకోడూ!" అన్నారు ఒకటి రెండుసార్లు మావారు.

బాపయ్యతో నేను "ఇంక రాకు బాపయ్యా! పెద్దవాడివై పోయావు." అంటే కళ్ళనీళ్ళెట్టుకుని "ఈ ఇంటి ఉప్పు తిన్న వాడ్ని. అగ్గిబూడిదై పోయేదాకా ఈ ఋణానుబంధం పీకుతూ నేవుంటాది చిన్నమ్మా! నన్ను రావొద్దనకు! నిన్నూ, బాబుగారినీ, పిల్లల్ని కళ్లారా చూసుకుని మీ సెట్టు పిందో, కాయో మీ సేతిలో పెట్టి వెళ్ళనీయండి. నాకు నీ ఇల్లు దూరంకాదు. నిన్ను సూడ్డం కష్టంకాదు!" అని విలవిలలాడిపోయాడు.

అప్పటినుండీ అనడం మానేశాను.

బాపయ్య మూడునెలలకో, నాలుగు నెలలకో వస్తూనే వున్నాడు. వచ్చేటప్పుడు ఒట్టి చేతులతో రాకుండా చక్కరకేళీలో, బొప్పాయి పండ్లో తెస్తూనే వున్నాడు.

ఆదివారాలు టి.వి. ప్రోగ్రాం ల హడావిడిలో వుండే నేనూ, పిల్లలూ ఒకోసారి బాపయ్యని వరండామీద కూర్చోపెట్టి మరిచి పోయేవాళ్ళం. ఫోన్లో మాట్లాడుతూ బాపయ్య సంగతి పట్టించుకు నేవాళ్ళం కాదు. మధ్యాహ్నం భోజనాలప్పుడు గుర్తొచ్చి వరండా మీద ఓ మూలగా పడుకునివున్న బాపయ్యని చూస్తే నాకెంతో గిల్టీగా అనిపించేది. రావద్దంటే వినడు.

నేను మొహం కడుక్కుని వసారాలో కెళ్ళగానేచాటంత మొహంతో "చిన్నమ్మగారు ... బాగుండారా!" అంటూ బాపయ్య లేచి నిలబడ్డాడు. పక్కనే సత్తు మరచెంబులో జున్నుపాలు, పంపర పనాస పండ్లూ వున్నాయి. వాటిని ఎంతో అపురూపంగా నాకు అందిస్తూ "ఇంత కన్నా పుట్టింటినుండి ఈ పేదరైతు ఏవీ తేలేకపోతున్నాడు తల్లీ!" అన్నాడు. అమ్మమ్మ ఆనాడు ఇల్లిచ్చిన కృతజ్ఞత అతని కళ్ళల్లో చెమ్మై కదలాడ్తూ వుంటుంది.

"కూర్చో బాపయ్యా! ... గౌరీ! బాపయ్యకి టీ తీసుకురా" బాపయ్యతో "భోజనం చేసి కాసేపు పడుకుని సాయత్రానికి వెళ్ళు. లేదా రేపు బయల్దేరు! అంతేగానీ నేను నా పనుల హడావిడి లోపడి పట్టించుకోలేదని అలిగి వెళ్ళిపోకు!" అన్నాను.

బాపయ్య ముడతలుపడ్డ మోహంలో ఎంతో ఆనందం. బోసి నోరంతా తెరిచి నవ్వాడు. "నా వొళ్ళో ఆడుకుని పెరిగిన పిల్లమీద నాకు అలకెందుకమ్మా? అట్టాగే ... సాయంకాలమే ఎల్తాను" అన్నాడు.

మావారు బాపయ్యని పలకరించి బయటకి వెళ్ళిపోయారు.

తీరిగ్గా మా సంజయ్ బాపయ్యతో ఊరి గురించిన ముచ్చ ట్లు మొదలుపెట్టాడు.

బాపయ్యకి మావాడు మాట్లాడితే పండగే! రెచ్చిపోయి మా చిన్నతనం గురించి, మా తాతగారి గురించి కథలు కథలుగా చెప్పడం మొదలుపెట్టాడు.

"భలే ఫాంటసీగా వుంటుందమ్మా బాపయ్య చెప్తుంటే మీ చిన్నతనం!" అంది రమ్య.

"అవును, మా చిన్నతనాల్లో మనిషి తొక్కే రిక్షామీద స్కూలుకి వెళ్ళేవాళ్ళం అనీ, పందిళ్ళలో కూర్చుని హరికథలూ, బుర్రకథలూ వినేవాళ్ళం అని, టి.వి. లు ఉండేవి కావనీ, ఎంతో గొప్పవాళ్ళైతే తప్ప కారూ, ఫోనూ వుండేవి కావని, టి.వి. అంటే కొత్తనీ, కంప్యూటర్ అద్భుతంలా వుండేదనీ, అన్నింటినీ మించి మధ్యాహ్నాలు అమ్మలు పిల్లలకోసం కష్టపడి చేగోడీలూ, జంతికలూ చేసేవారనీ, ఒకరింటికి ఒకరు వెళ్లి 'వదినా' అంటూ ముచ్చట్లు ఆడుకునేవారనీ...చెప్తే కూడా మీకు ఫాంటసీగానే వుం టుంది. ఇక మీ పిల్లలైతే నమ్మరేమో కూడా !" అన్నాను. రమ్య నవ్వేసింది.

***

ఆ వార్త వినగానే నేను 'అయ్యో' అన్నాను.

మావారు చదువుతున్న పేపరులోంచి తలెత్తి "ప్చ్ ... ప్చ్ ... మంచివాడు పాపం!" అన్నారు. కబురు తెచ్చిన మనిషి "నే బయల్దేరతానమ్మా. బస్సు అందుకోవాల. సాయత్రంలోగా బాపయ్యని దహనం చేసేస్తాం.






**Bayshore Ophthalmology, LLC**





**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource

**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

**Visit Our Onsite Optical Shop**
**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

We Offer CareCredit Low Monthly Payment Plans

*719 North Beers Street • Holmdel*
**732 264 6464**

Like us on Facebook

ఎవరి కోసం ఎదురు చూడాల్సిన పనిలేదు కదమ్మా. తలకొరివి పెట్టే దిక్కు కూడా లేదు" అన్నాడు.

మావారు లేచి "ఇది వుంచు. దహనం అదీ బాగా చేయించండి. ఇవి తక్కువపడితే పదోరోజుకి మళ్ళీ వచ్చి తీసుకెళ్ళు" అంటూ పర్సు తెరిచి మూడువేలు లెఖ్ఖపెట్టి అతని చేతిలో పెట్టారు.

"అట్లాగే సావీ! దయగల దాతలు. మా బాపయ్య అదృష్ట వంతుడు. చావు గనంగా సేయిత్తాను" అని అతను దణ్ణాలు పెడుతూ వెళ్ళిపోయాడు.

ఆరోజు నేను బ్రేక్ ఫాస్ట్ చెయ్యలేకపోయాను.

లంచ్ టైంలో కొలీగ్స్ తో బాపయ్య మరణం గురించి చెప్పి "ఈ రోజుతో నాకూ, ఆ ఊరికి వున్న అనుబంధం పూర్తిగా తెగిపోయింది" అని కంటతడిని తుడుచుకున్నాను.

సాయత్రం ఇంటికొచ్చి మాములుగానే డిన్నర్ చేశాను.

***

మావారు విసుగ్గా "ఆ పల్లెటూళ్ళో వున్న పెంకుటిల్లు ఏం చేసుకుంటావని నీ పేర్న రాసిపోయడా బాపయ్య?" అన్నారు.

మా సంజయ్ ఆలోచనగా "ఆ ఊరి ప్రెసిడెంటుగారితోటో, సర్పంచ్ తోటో మాట్లాడి ముత్తవ్వ పేరుమీద స్కూల్ పెట్టిస్తే నో?" అన్నాడు. నాకూ ఆ ఐడియా బాగా నచ్చింది. అందరం వాడిని మెచ్చుకున్నాం. "ఒక్కసారి వెళ్లి ఆ విషయాలు మాట్లాడివద్దాం నాన్నా!" అన్నాడు వాడు.

"నేనా?" మావారు అడిరిపడినట్లు అడిగారు. "కాదు ... అందరం" అన్నాను. చిన్నప్పుడు మసిలిన ఆ ఇంటినీ, బాల్యంలో మా కాలి గురుతులు అంటిన ఆప్యాయతల్ని పంచిన అరుగుల్ని చూడాలని నాకు అనిపించింది. ఈ పనితో ఇంక ఆ ఊరు ఎప్పుడూ వెళ్ళే పని పడదని నాకు తెలుసు! రమ్యని కూడా ఒప్పించి అందరం బయల్దేరాం.

***

"ఓ మైగాడ్ ... కారు ఇప్పుడే చెడిపోవాలా..."మావారు విసుగ్గా అంటూ దిగారు.

రమ్య చింతచెట్ల మీదకి రాళ్ళు విసిరి కాయలు పడగొట్టే ప్రయత్నం చేస్తోంది.

సంజయ్ ఎవరో మెకానిక్-ని తీసుకొచ్చి చూపించాడు. బాగవడానికి సమయం పడ్తుందన్నాడు.

"పోనీ ... మూడు మైళ్ళేగా, నడిచి వెళ్లొద్దాం. ఈలోగా ఈ అబ్బాయి కారు రెడీచేసి పెడ్తాడు. ఏం?" అన్నాడు సంజయ్.

మావారు తీవ్రంగా ప్రతిఘటించినా టైం విలువ తెలిసిన మనిషి కావడంతో ఒప్పుకోక తప్పలేదు!

సాయంత్రానికి పొడేరుకాలవ బల్లకట్టుమీద దాటి పూసల పాడు చేరాం. అప్పటికే నడిచి నడిచి కాళ్ళు పీకేస్తున్నాయి. ఆకలికి నకనకలాడ్తూ తెచ్చుకున్న బ్రెడ్డూ, పండ్లమీద దాడి ప్రారంభించాం. ఎర్రబస్సు ప్రయాణం లేకపోయినా ఈ మట్టిరోడ్డుమీద కాలినడకతో పూర్తిగా మా స్వరూపాలే మారిపోయాయి.

ప్రెసిడెంటుగారు మా రాక తెలిసి ఎదురొచ్చి మర్యాదలు చేసారు.

మా అమ్మమ్మగారి ఇల్లు చేరాం. నేనెంతో వర్ణించి చెప్పిన, ఆ పడిపోవటానికి సిద్ధంగావున్న పెంకుటింటిని రమ్య విచిత్రంగా చూసింది. అది పూర్తిగా శిధిలమైపోయిన స్థితిలో వుంది.

నేను కాయితాలమీద సంతకాలు పెట్టి ప్రెసిడెంటుగారికి అందించాను. భోజనాలు చేసి రాత్రికి ఆయన ఎరేంజ్ చేసిన టాక్సీలో బయల్దేరాం.

ప్రయాణం పొడుగూతా మాట్లాడే ... మా పిల్లలు మౌనంగా మారిపోయారు.

"ఏరా.....అలిసిపోయారా?" లాలనగా అడిగాను.

రమ్య కళ్ళనిండా నీళ్ళతో నావైపు చూసింది. "ఏమైందే?" కంగారు పడ్డాను. "ఈ జర్నీ ఎంత కష్టం అమ్మా.... ఇంత కష్టమైన దారిలో చెప్పులు కూడా లేకుండా ప్రయాణంచేసి ఆ ఎర్రబస్సు పట్టుకుని మనకోసం ఎంత ఆనందంగా వచ్చేవాడమ్మా బాపయ్యతాతా?" అంది.

"మనమీదున్న ఆప్యాయత ఆయనకి ఆ ఆనందాన్ని ఇచ్చేదమ్మా" అన్నాను.

"ఎన్నోసార్లు విసుక్కున్నాం కూడా... పనిపేళ వస్తాడని... అందుకు ఏడుస్తున్నాను" వెక్కివెక్కి ఏడుస్తూ అంది.

నాకు చర్నా కోలాతో కొట్టినట్లనిపించింది.

సంజయ్ కళ్ళు తుడుచుకుంటూ అన్నాడు "థాంక్స్ మమ్మీ... ఈ ప్రయాణం నువ్వు పెట్టకపోతే జన్మలో మాకు ఆయన మమకారంలోని చిక్కదనం తెలిసేదికాదు... ఎవరైనా అంత దూరం... ఇంత కష్టపడి ఎందుకు వస్తారమ్మా?"అన్నాడు.

"మనకోసం... ఇంకెవరూ అలా జున్నుపాలతో, వెన్నతో, పిండివంటలతో రారు కదమ్మా!" రమ్య నాభుజంమీద వాలి ఏడుస్తూ అంది. ఆ నీరుకావిరంగు పంచెలో నడిచివచ్చే ఆప్యాయతని, అనుబంధాన్ని వున్నన్నాళ్ళు అనుభవించలేని నేనూ పశ్చాత్తాపంతో కుమిలిపోయాను. ఊళ్ళో వున్న అత్తగారిని చూడటానికి, అష్టమిత్రుల్ని కలవడానికి కూడా టైం లేక ఒక ఫోన్ చేస్తే పోలా! అనుకునే మా స్పీడ్ యుగంలో పుట్టిన మా పిల్లల్లో ఈ మాత్రం స్పందన మిగిలే వున్నందుకు మాత్రం నాకు చాలా సంతోషం కలిగింది. మా ఇంట్లో ఆదివారాలు వెన్నకాచిన వాసనలు లేవు! కానీ... సంజయ్ హాల్లో గోడకి తగిలించిన, మా పిల్లల్ని ఎత్తుకున్న బాపయ్య నవ్వు ముఖం ఫోటో మాత్రం అనురాగ సౌరభాల్ని వెదజల్లుతోంది!

అంకితం : ఇంటికి ఆప్యాయంగా వచ్చే బంధుమిత్రులతో టి.వి. వైపు కాకుండా వాళ్ళవైపే చూసి మాట్లాడేవారందరికీ.

## మా గృహ నిర్మాణం

కీ.శే. మునిమాణిక్యం నరసింహారావు

ఈ అద్దె కొంపలో ఉండి అవస్థలు పడలేక స్వంత ఇల్లొకటి కట్టించుకోవలెనని అభిలాష పడ్డాను. 'ఇల్లుకట్టి చూడండి. పెండ్లి చేసి చూడండి.' అన్నారు. ఇది లోకోక్తి. ఇల్లు కట్టి చూడండి అన్నారు గానీ ఇల్లు కడతానని కొంపలో అని చూడండి తెలుస్తుంది! నేనన్నానేమో అనుభావించానేమో చెపుతాను ఆ సంగతి, ముందు మా శిరోమణి సంగతి చెప్పనీయండి.

ఎందుకంటే ఇల్లు కట్టడం అంటూ వస్తే శిరోమణి ప్రశంస లేకుండా ఉండటానికి వీల్లేదు. పాండవారణ్యవాస కథ చెప్పడానికి నలోపాఖ్యానం ఎల్లా అవసరమయిందో, అలాగే నా గృహనిర్మాణ ప్రయత్నానికి ముందు మా శిరోమణి సంగతి చెప్పటం అవసరం అయింది.

మా శిరోమణికి ఒకసారి... ఇల్లు కట్టాలని బుద్ధి పుట్టింది. అతని వద్ద చేతిలో నాలుగు వందల రూపాయలూ ఉన్నాయి. గుంటూరులో వెయ్యి గజాల నివేశన స్థలమూ ఉంది. ఆ స్థలంలో ఒక చక్కని గృహ నిర్మాణం చేయాలని అతనికి ఒక పెద్ద ఊహ కలుగింది. నాలుగు వందలు పెడితే ఎదో ఒక రకం కొంప ఒకటి కట్టటం అంత అసాధ్యమైన పని కాదు. కానీ అతని ఉద్దేశ్యం ఆ తక్కువ మొత్తంలోనే అన్ని సౌకర్యాలూ కమాండు చేసే ఇల్లు కట్టాలని. గృహ నిర్మాణాన్ని గురించి కొన్ని పుస్తకాలు చదివితే తానూ చౌకగా ఇల్లు కట్టడమే కాకుండా అఖిలాంధ్రావనికి కూడా ఒక నిరాడంబరమైన ఆదర్శాన్ని కల్పించ వచ్చునని తోచింది.

"వెధవలు, మన ఆంధ్రులకు బుద్ధిలేదు. వేలకు వేలు పోసి లంకంత లోగిళ్ళు కడతారు. దరిద్రపు కొంపలు గొడ్ల సావిళ్ళ లాగా తయారు అవుతాయి. గాలి వచ్చే మార్గమూ వుండదు. పడకగదీ అంటూ అసలు ఉండదు. చచ్చేటంత మందంగా గోడలూ, దయ్యాలలాంటి సావిళ్ళూనూ, ఎందుకూ పనికిరాకుండా కడతారు. ఇంకో పద్ధతిలో కట్టడమూ తెలియదు" అని అంటూ ఉపన్యాసం సాగించాడు శిరోమణి ఆ రోజునుంచీ. ఇక గృహనిర్మాణాన్ని గురించి చదవాలె. తదర్థం 'హిగింబాదమ్స్'నుండి కాటలాగు ఒకటి ముందు తెప్పించాడు. ఇల్లు కట్టడానికై నిలువ ఉంచుకున్న నాలుగు వందలలో నుంచీ పుస్తకాల కోసం డబ్బు ఖర్చు పెట్టడం తెలివి తక్కువ పని అని అతనికి తెలియక పోలేదు. అందుకని ఇరవై రూపాయలు మాత్రం వ్యయం చేసి నికరమైన జ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలు కొన్ని మాత్రం తెప్పించాడు.

అవి క్షుణ్ణంగా చదివాడు. జపానువారి గృహనిర్మాణ పద్ధతీ, ఇంగ్లండులో కంట్రీ హౌస్ నిర్మాణమూ, జర్మనీలో పద్ధతీ, నీగ్రోలు, ఎస్కిమోలు మొదలగువారు ఇండ్లు కట్టే పద్ధతీ వారి నేర్పరితనమూ, మొదలైన విచిత్ర విషయాలు ఎన్నో మాకు ఆయన చెప్పుతూవుంటే మేము ఆశ్చర్యంతో చెవులు నిక్కబొడుచుకుని వింటూ వుండేవాళ్ళం.

తదుపరి దొంగలకు అలవికాని ఇళ్ళు కట్టే పద్ధతిని గురించి చెప్పుతూ వుండేవాడు. ఒకదాని ప్రక్కన ఒకటి ఒకటిన్నర అడుగుల ఎడంలో, రెండు గోడలు ఒక ఇటుక వరస మందాన లేపి ఆ రెండు గోడలమధ్య ఇసుక పోస్తే, ఇక దొంగ అక్కడ కన్నం వేయటానికి వీలు లేదు. అతి చౌకలో దొంగలకు అలవిగాని ఇల్లు కట్టే పద్ధతి. ఇది ఇల్లాగ నాలుగు గోడలూ కట్టిన గదిలో బంగారం పారేసుకున్నా దొంగలకు అందదు. అని అంటూ వుండేవాడు. ఆయన చెప్పే పద్ధతులు విన్నప్పుడు మట్టుకు అటువంటి ఇల్లొకటి కట్టి బంగారం పారేస్తే బాగుండునూ అనిపిస్తూండేది. గృహ నిర్మాణ విషయమై ఆయన చూపిస్తున్న జ్ఞాన సంపత్తును గూర్చి మేము 'ఊహూ' గర్వ పడుతూ వుండేవాళ్ళం.

వూళ్ళో ఎవరన్నా పునాదులు తీస్తున్నట్లు కనపడిందా అక్కడికి మేము తాయారు. వెళ్లి ఆ యజమానిని ఎంత కష్టపడి అయినా సరే కలుసుకుని, "అయ్యా మీరు ఏదో ఇల్లు కట్టే ప్రయత్నంలో ఉన్నట్టున్నారు. శిరోమణి గారిని కలుసుకొని ప్రసంగించారా" అనటం, అతడు మేము భయపడినట్టుగానే "లేదండీ" అనేవాడు."అయ్యయ్యో, మీరు ఆయనతో సంప్రతించకుండా ఏ ప్రయత్నమూ చేయకుడీ, గృహనిర్మాణ విషయంలో ఆయన నిధి" ... అట్లాగ అని చెప్పేవాళ్ళం. ఆయన మర్నాడు శిరోమణి వద్దకు వచ్చాడా సరేసరి (మేము అంతగా చెప్పినా తెలివి తక్కువ పెధవలు వచ్చేవాళ్ళు కారు) లేకపూతే శిరోమణినే అక్కడికి పట్టుకెళ్ళి ఆయనెదుట నుంచోబెట్టి, ఉపన్యాస ఇప్పించేవాళ్ళం. అయితే వాళ్ళు తెల్లపోయి వినేవాళ్ళు.

ఇట్లా, మనిషైనవాడు ఎందుకు కడుతూ వున్నాడు తనకూ, తన కుటుంబానికీ, నీడ కోసమున్నూ, తన ఆస్తిని దొంగలు ఎత్తుకొని పోకుండా రక్షించు కోవటానికినీ. అందులో ఆస్తి రక్షణే ముఖ్యమైనది కాబట్టి దొంగలూ, వాళ్ళూ ఇండ్లలో ప్రవేశించడానికి అవలంబించే మార్గాలూ, వాళ్ళ పద్ధతులూ, రకరకాల దొంగతనాలూ ఇవన్నీ చదివితేకాని, ఆ పద్ధతులు అన్నింటికీ అలవికాని గృహనిర్మాణం ఇదమిద్ధం అని నిర్ణయించడానికి వీలులేదు. అందుచేత మనవాడు ఒక సంవత్సరం పాటు తత్సంబంధమైన వాఙ్మయం అంతా గాలించి క్షుణ్ణంగా చదివాడు. అగ్ని భయమూ, చోర భయమూ మొదలైనవి ఏమి లేకుండా చౌకలో ఇల్లు కట్టే పద్ధతి ఇప్పుడతనికి తెలిసింది. ఇల్లు కట్టే పద్ధతి తెలిసేటప్పటికి డబ్బు చాలా భాగం అయిపోయింది. రెండు వందలు కాబోలు అప్పటికి ఉన్నాయి. ఆ రెండు వందలతో ఇల్లు కట్టటానికి చాలేటట్టు లేదు.

అయితే ఆ చిన్న మొత్తానికి ఇంకో రెండు వందలు అప్పుజేసి కలిపి, ఇల్లు కడితే ఆ అప్పు ఆ ఇల్లే తీర్చుకోదా అనీ, తాను ఇన్నాళ్ళూ చదివి చదివి సంపాదించిన జ్ఞానం వల్ల మూడు వందలలోనే ఇల్లు కట్టలేనా అనీ అతనికి తోచింది. కాని ఇప్పుడు ఆ కాస్తా, ఇల్లు కట్టడానికి వినియోగిస్తే, ఇక తనకి జన్మలో ఆ శాస్త్రంలో పరిపూర్ణమైన జ్ఞానము సంపాదించడానికి అవకాశం ఉండదన్న మాట నిశ్చయం, అందుచేతా ...

ఇంకా పుస్తకాలు కొని ఆ జ్ఞానాన్ని పూర్తిగా సంపాదించుకోవాలెననీ, ఇల్లు సంగతి దర్మిలాని ఆలోచించుకోవచ్చుననీ అతనికి తోచింది.. అందుకని పుస్తకాలు కొని ఇంకా జ్ఞానాభివృద్ధి చేసుకున్నాడు. ఆ నెలలోనే 'గృహ నిర్మాణము-దాని చరిత్రము' అని ఒక చక్కని వ్యాసం వ్రాశాడు. అందులో సృష్ట్యాదిలో మానవుడు గుహలో నివసించిన దగ్గరనుంచీ మొదలుపెట్టి, ఏదో ఒక ఆచ్ఛాదన కోసం మానవ హృదయం ఎట్లా పరితాపం పొందిందీ చూసి గృహనిర్మాణాభిముఖంగా మానవ ప్రయత్నాలు, ఏయే దేశాలలో, దేశ పరిస్థితుల ననుసరించి, ఏయే విధంగా పరిణామం పొందినవో చూసి, వర్తమాన కాలంలో గృహ నిర్మాణం ఎట్టి మహత్తరమైన సృష్టి వైచిత్ర్యంగా తయారైందో అగుపర్చాడు.

ఆ వ్యాసాన్ని మెచ్చుకోనివారు లేరు. చారిత్రక పరిశోధన మండలి వారు కూడా శిరోమణి ని అభినందించారు. ద్రవ్య లాభం మట్టుకు ఏమి కలుగలేదు...

అక్కడనుంచి అతడు వివిధ పత్రికలకు ఈ విషయమై వ్యాసాలూ పంపడం సాగించాడు. గ్రంధావలోకనం ఎక్కువైంది. గృహనిర్మాణ విషయమై దొరికిన పుస్తకమల్లా చదివాడు.

గుంటూరులో ఉన్న వెయ్యి గజాల నివేశన స్థలం ఇక అతనికి అనవసరం అనిపించింది.

అదీకాక గుంటూరు అతనికి ఇరుకై పోయింది. అంటే అతని విశాల దృష్టిలో గుంటూరు చాలా చిన్న ఊరు అయింది. ఆ

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste
and Service



Ganesh
Murti



Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere
in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**



## Asalatha “Asha” Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

స్థలం అమ్మిచేస్తే, ఉన్న అప్పులూ తీర్చుకోవచ్చు. రెండు మూడు వందలు చేతపట్టుకొని మద్రాసు వెళ్లవచ్చునని తోచింది.

కొద్ది రోజులకే మద్రాసు చేరాడు.

మద్రాసు వెళ్ళిన తరువాత... మూడు వందలలో ముచ్చటైన యిల్లు' అనే వ్యాసం వ్రాసాడు. మూడు గదులూ, ఒక వంట ఇంటితో సహా, మూడు వందలలో ఒక యిల్లు కట్టడం ఎల్లాగ సాధ్యమో చూపిస్తూ దానికి కాలసిన వస్తువులూ, వాని ధరలూ, ఆ లెక్కలూ, ఆప్లానులూ, సమస్తమూ తాయారు చేసి వ్రాసి చూపాడు. దానితో అతనికి అద్భుతమైన పేరు వచ్చింది. గవర్న మెంటు వారు శిరోమణి ని వెంటనే ఆర్కిటెక్టుగా నియమించక పోవడం కేవలం అన్యాయం అనిపించింది. అతనిని అందరూ వేనోళ్ళ పొగిడారు.

అక్కడ నుంచి అతనికి ఒకటే పిచ్చి, పుస్తకాలు కొనటం, చదవటం ఇప్పటి కాల పరిస్థితులనూ దారిద్ర్యాన్ని పట్టి ఇల్లు చౌక లో ఎట్లాగు కట్టవచ్చునో, గవర్నమెంటు వారు తాము కట్టే భవనా లలో కొద్ది మార్పులు చేస్తే ఎన్ని లక్షలు ఆదా చెయ్యవచ్చునో మొదలైన విషయాలు ఎన్నో అతడు బయట పెడుతూంటే ఆంధ్రావని అట్టుడికినట్టు ఉడికిపోయింది. ఇట్టి విషయమై జ్ఞానం లో శిరోమణి నిధి అయిపోయినాడు. కీర్తి వచ్చింది కానీ... ఆర్థికం గా మట్టుకు అతనికేమి లాభించలేదు! లాభించలేదని అతడు నిరుత్సాహమూ చెందలేదు. గృహ నిర్మాణంలో నుంచి, అతడు గృహసౌందర్య విషయమై... 'ది ఈస్తటిక్స్ ఆఫ్ ది హోమ్' తెలుసు కోవడం మొదలు పెట్టాడు. అదో ఏడాది తీవ్రంగా చదివాడు. తరు వాత పశ్చిమ దేశాలలో గృహ నిర్మాణమూ, ప్రాగ్దేశాలలో గృహ నిర్మాణమూ ఈ రెంటికీ గల సామరస్యమూ భేదమూ అంటూ మరొక వ్యాసం వ్రాశాడు.

గృహ నిర్మాణాన్ని గురించి చదువుతూ ఉన్న రోజులలోనే ఆయనకు వాస్తుశాస్త్రంతో పరిచయం కలగటం సంభవించింది. అది క్షుణ్ణంగా చదివిన మీదట ఆయన మనస్సు జ్యోతిషం మీదకి పోయింది. ఇక అప్పటినుండీ ఆయన జ్యోతిషం మిద పట్టించాడు.

ఇంతకూ, ఆయన అప్పటికీ ఇప్పటికీ ఇల్లు కట్టలేదు. కాని ఇల్లు కట్టడాన్ని గురించీ, ఆ శాస్త్రానికి సన్నిహితమైన వాస్తు, జ్యోతిశాస్త్రాలను గురించీ శిరోమణికి తెలిసినంతగా ఎవ్వరికీ తెలియదు.

ఇంతకూ ఎందుకు చెప్పానంటే ఇదంతా... అదిగో ఆ చివరి వాక్యం వుందే, అప్పటికీ ఇప్పటికీ... అని అదే ఆ వాక్యమే మా ఇద్దరి జీవితాలను కలిపి కుట్టింది... అదే మా జీవిత పథాల ను కలుపుతూ ఉన్న అడ్డ రోడ్డు. అదే మా జీవిత స్రవంతులను కలుపు వారావధి. మా జీవిత సంగీతానికి మేళకర్త. అదే అహత నాదం. మా జీవిత విపంచులు ఆ వాక్యం స్ఫురించే అర్థంలో మాత్రం ఏకశృతిని పొందినవి. ఒకే సృతిలో ఉన్న వీణా తంత్రులలో ఒకదానిని కదిలిస్తే రెండో తీగలో కూడా అదే విధంగా కదలిక కలిగినట్లు అతని జీవిత విపంచిపై జన్మించిన నాదమే నా జీవిత విపంచిపై కూడా సంవాది న్యాయానుగుణ్యంగా మ్రోగింది. ఆ వాక్యార్థం యొక్క అనుభూతియే మా యిరువురి జీవితాలలోను రసోద్దీపకమైన ఘట్టము. ఆ వాక్యస్ఫురణలో ఉత్పత్తి అయిన నాదాలే మా ఇరువురి జీవితాలలో ఆరోహణా క్రమణ ఊర్ధ్వ ముఖంగా బయలుదేరి మూలాధార స్వాధిష్టాన, మణిపూరక అనాహతాది చక్ర పరంపరను దాటి తారస్థాయిలో మేళవించినై. అందుచేతనే ఆ కథ అంతా చెప్పవలసి వచ్చింది.

ఇక నా సంగతి.

నేనూ ఇల్లు కడదామని తీవ్రంగా ఆలోచించాను. ప్లాను లు కూడా తయారు చేశాను. ఇంటికి ముందు వసారా, దక్షిణాన పడకగదీ, పడమట వంటఇల్లూ, మధ్య హాలూ ఉండేటట్లు ఏర్పా టు చేశాను. మా అమ్మాయి "నాకో గది ప్రత్యేకంగా కావలె నాన్నా" అన్నది ఇదంతా గ్రహించి.

"నీకు గది ఎందుకే. రేపో ఎల్లుండో అత్తవారింటికి పోయేదానివి...దానికెందుకు నాన్నా నా మట్టుకు చదువుకునేం దుకు ప్రత్యేకంగా గది కావలె నాన్నా" అన్నాడు మా అబ్బాయి.

"నీవు మట్టుకు ఇక్కడ వుండవచ్చావా ఏమిటీ పెద్ద అయింతరువాత ఏ వూళ్ళో ఉద్యోగం అవుతుందో ఎక్కడ ఉంటావో నీకు మటుకు గది ఎందుకురా" అన్నది ఆడపిల్ల.

"నాకు కావలె... అదంతా నీకెందుకూ" అని మొగ పిల్లవాడు ఉరిమి చూశాడు.

"నీకు... అనవసరం... అంతవరకు నిజం, నాకంటే.. బట్టలూ, సొమ్ములూ ఉంటాయి కాబట్టి ప్రత్యేకం గది కావలె" అన్నది. అది సహేతుకంగా మాట్లాడాలని ప్రయత్నిస్తున్నట్టు.

"నీకున్న – పెట్టెకూ, సొమ్ములకూనూ ఓ పెద్ద గది కూడా నూ! వెధవది రెండు పెట్టెలున్నాయో లేవో!!" అన్నాడు వీడు రొమ్ము విరుస్తూ.

"నీకు ఏడ్చినెలే..."అన్నది.

"నీకు ఏడ్చినై మాటలు సరిగ్గారానీ" అన్నాడు – వీడు ముక్కుపుటాలు ఎగరేస్తూ.

'వెధవ గది నీదే తీసుకో - నాకొద్దులే" – అని కళ్ళ నీళ్ళు గుక్కుకుంది ఆడపిల్ల. "ఆ వెధవ గది అంటావా" అని లేచాడు, కోపంతో, నాకు వళ్ళు మండిపోయింది, వీళ్ళ పోట్లాట చూస్తే

"నోరు మూయండర్రా భడవల్లారా, ఆలూ లేదు, చూలూ లేదు కొడుకు పేరు సోమలింగమన్నట్లుంది. ఇల్లు కట్టనూ లేదు, పెట్టనూ లేదు, మీరు గదులకోసం పోట్లాటా!" అని వాళ్ళ ఇద్దరినీ సర్ది పడుకోండి అని పంపించి ప్లానులు ముందేసుకొని, దక్షిణపు వేపు గోడకు రెండు కిటికీలు పెడితే బాగుంటుందా లేక దక్షణాన ఒకటే పెడదామా అని ఆల్లోచిస్తూ కూర్చున్నాను. సింహద్వారం మట్టుకు తూర్పుకే పెట్టడానికి నిశ్చయించాను. అయితే దక్షిణ వేపు గదే పడకగది కావలె. ఆ గదిలో ఎనిమిది మంచాలు పట్టాలె. ఎల్లాగా అని తీవ్రంగా ఆలోచిస్తున్నాను.

ఇంతలోకే తొమ్మిది గంటలూ, టాంగ్, టాంగ్ న కొట్టడం ఏమిటీ, మా ఆవిడ ఘల్లు ఘల్లున గుండు చెంబుతో మంచి నీళ్ళు పట్టుకుని రావటం ఏమిటీ, రెండూ ఒకసారే.

చిరునవ్వుతో మా కాంతాన్ని ఆహ్వానించాను.

"ఏం మహా సరదాగా ఉన్నారు ఇవ్వాళ" అన్నది కను బొమ్మలెగరేస్తూ.

రా... రా... ఇట్లా కూర్చో చెప్పాను గాదూ నీకు, ఇల్లు కట్టించాలని ప్రయత్నం చేస్తున్నానని. అదీ సంగతి. ప్లానులు అన్ని తాయారు అయినై. దక్షిణపు వైపున మన పడక గదికి రెండు కిటికీలుంటాయి. కావలినంత గాలి. చూడు. ఇక్కడా... ఇల్లు ఇలాగ తూర్పు ముఖంగా వుంటుంది. పడక గదికి అవతల చిన్న తోట. అందులో గులాబి, చామంతి,మల్లె, జాజి, గన్నేరు, రేరాణి మొదలైన పూల మొక్కలుంటాయి. ఆ పూల పైనించి వచ్చే మంచి గాలి సరిగ్గా మన గదిలోకి వస్తుంది. రెండే గదులు. అందులో ఇది నేను చదువుకొనే గది. నా కుర్చీలు, బల్ల, బీరువా ఇక్కడే పెట్టుకుంటాను. ఏం అట్లా చూస్తావేం. అర్థం అవుతున్నదా.

"ఇట్లా కాగితం మీద చూస్తె నాకు అర్థం గాదు. ఇంతకూ స్థలం ఎక్కడ కొన్నారూ."

"ఇంకా కొనలేదు. ఎంతలోకి కొనాలే!"

"పోనీ డబ్బు అయినా సిద్ధంగా ఉందా" అంది మూతి విరుస్తూ, ఒక కన్ను మూసి, ఒక కన్ను తెరచి.

"ఈ వెధవ ప్రశ్నలు వేస్తావని నాకు తెలుసు. అందుకనే నీకు ఇన్నాళ్ళ బట్టీ చెప్పలేదు."

"అయితే ఇది వెధవ ప్రశ్నా. డబ్బు లేకుండా ఇల్లు ఎట్లాగ కడతారండీ." అన్నది ఆమాత్రం నాకు తెలియదన్నట్లు చూస్తూ.

"డబ్బు కావాలే అనుకో" అన్నాను నేను దర్జాగా...

"అనుకోవటం ఏమిటీ కావలె -ఉందా" అంది ఆవిడ వర్తకుడిలాగా కఠినంగా.

"ఉందా అంటే మరీ... రొక్కంగా లేదనుకో... కానీ కానీ..." అంటూ కళ్ళు తేలేస్తూ అట్లాగే కుర్చీలో కూర్చున్నాను, కలంపుల్ల పళ్ళ సందున బిగించి కొరుకుతూ.

"రొక్కంగా కాక, నోట్ల రూపంగానా" అన్నది కాంతం వెట కారంగా నవ్వుతూ.

"అవునూ...నోట్లే...అంటే ప్రామిసరీ నోట్ల మూలకంగా" అన్నాను. హఠాత్తుగా ఏదో విధమైన సమాధానం చెప్పగలిగానన్న సంతో షంతో. నిజానికి మొదట నేను ఇటువంటి అసందర్భపు ప్రశ్నలు ఈవిడ వేస్తుందనుకోలేదు. ఏదో నాలాగే అందరి మోస్తరుగా సంతోషిస్తుంది అనుకున్నాను గాని.

ప్రామిసరీ నోటు అనే మాట వినేసరికి ముఖం ఇంత జేసుకొని... "అప్పుచేసి ఇల్లు కడతారా" అన్నది.ఈ మాటలు ఎట్లాగా అన్నదో కాని నన్ను సాగదీసి లెంపకాయ కొట్టినా, అంత బాధ పెట్టేది కాదు. ఆ మాటలు అంతకంటే బాధ పెట్టినయి.

"అప్పంటే... అప్పు గాదు. నీకెందుకూ, నువ్వూరుకో" అన్నాను విసుగ్గా ఏమి తోచక.

"అప్పు గాకపోవటం ఏమిటీ" అన్నది కనుబొమలు ముడిచి.

"అప్పు కాక పోవటం ఏమిటంటే... బ్యాంకులో తెస్తాను" అన్నాను జయ సూచకంగా నవ్వుతూ...

బ్యాంకులో తెస్తే అప్పు కాదా అని అడుగుతుందని నాకు తెలుసూ. అడగనూ అడిగింది.

"అప్పేననుకో, అయితే మట్టుకు అది పేరు. ఆ కట్టిన ఇల్లు అద్దెకు ఇస్తే నాలుగేండ్లలో దాని అప్పు అదే తీర్చుకుంటుం ది." అన్నాను నేను. నిజానికి కూడా నా ఊహ అదే.

ఈ ఊహ ఆవిడకి నచ్చలేదు.మనం అద్దె కొంపలో నానా అవస్థా పడుతూ, కొత్తగా కట్టిన ఇల్లు అద్దె కివ్వటమా. మహా బాగుంది మీ ప్లాను" అని నీరసంగా మాట్లాడింది.

ఆడదానితో కాస్త రాజీకి వస్తే మంచిది. అందుకని "పోనీ నీమాట ఎందుకు కొట్టెయ్యాలే. మనమే ఆ ఇంట్లో వుండి, అద్దె ఇస్తున్నట్లుగానే నెలకు పది రూపాయలు ఇస్తూ అప్పు తీరుద్దాం" అన్నాను. కొంచెం దారికి వస్తున్నదీ అన్న సంతోషం కూడా కలిగింది.

"అయ్యో! అయ్యో! మీరే అప్పు తీర్చేదీ! ఇల్లు మీరు కట్టనూ. నేను కాపురం ఉండనూనా!" అంది రాగాలు తీస్తూ.

"నేను కట్టలేనా" అన్నాను మూతి బిగించి.

"కట్టాలే" అన్నది ఆవిడ చెయ్యి చాచి నేలవైపు పతాక హస్తాన్ని చూపుతూ.

"ఏం అట్లా అంటావు? నేను కట్టలేననా" అన్నాను మీసం మెలేస్తూ.

ఇక అందుకుంది ఒక ఉపన్యాసానికి "కట్టలేకేం! పెద్ద పిల్ల పెండ్లికి అయిన అప్పు, ఇంతవరకూ దమ్మిడి తీరలేదూ. ఏదో కరతారట... కరటం" అంటూ మళ్ళీ అరిచేతులు ఆదోముఖంగా చూపటం విదిలించటం సాగించింది.

నాకు వళ్ళు మండింది.

"ఏం, అంత నిరసనగా మాట్లాడుతున్నావు నాకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారా మీ వాళ్ళు మీ నాన్న ఎక్కువవాడా, మీ తమ్ముడు నాకంటే పోడిచేవాడా అందరి ప్రయోజకత్వం తెలుసు!" అన్నాను నేను తల పంకిస్తూ చేతులు ఊపుతూ.

"మా నాన్నకేం, ఆయన రెండు ఇండ్లు కట్టించాడు. ఆయనని ఎక్కిరించ వచ్చారూ" అన్నది ఆవిడ. వాళ్ళ నాన్న గొప్ప గొప్ప సాహస కృత్యాలన్నీ చేసినట్లూ, అవి నేను కృతజ్ఞతతో జ్ఞాపకం ఉంచుకోక మహాపరాధం చేసినట్లూ, చూపులతో చెపుతూ.

"అవును, ఏం లాభం, ఆ రెండు ఇళ్ళూ అమ్మాడు మళ్ళీ నీ. వీలైతే పొరుగిల్లు కూడా అమ్మేవాడు. చెప్పొచ్చావు ఆయన ప్రయోజకత్వం" అన్నాను నేను ముక్కుతూ.

"మీరు అమ్మరాదూ చల్లపల్లివారి కేకినీ మహల్"

"ఇక చాలించు."

"మరి మావాళ్ళ మాట ఎత్తకండి."

"మరి నేను ఇల్లు కట్టలేననటోకు."

"కట్టలేని స్థితిలో ఉన్నారు కాబట్టి కట్టలేరు అన్నాను తప్పా?"

"కట్టగలిగిన స్థితిలో మీ తముడు ఉన్నాడా?"

"మళ్ళీ వాడి మాట ఎందుకూ?"

"నామాట ఎందుకూ?"

"మా మాట నాకు కావాలె."

"వాడి మాట నాకు కావాలె."

"మొండి వాదన, తలా లేదు, తోకా లేదూ!"

"మొండి వాదన నాదా నీదా?"

మొండి వాదన కాక ఏమిటండీ ఇదీ చేతిలో దమ్మిడీ లేదాయే. ఊళ్ళో మూడు నాలుగు వందల అప్పులాయే. మరి మీ మాటలు చూస్తుంటే కోతలు దాటుతూ ఉండే! అదేమంటే... కోపాలూ తాపాలూ! వెనకటికి ఒకడూ... ఎందుకు లెండి. మీకు సరసం తెలియదు. మాట్లాడితే మూతి విరుపులూ, ముక్కు విరుపులూనూ."

"అదేమిటి అల్లా అయితే ఎందుకు మొదలుపెట్టావూ. సర సమో విరసమో అనేసెయ్యి, అనదల్చుకున్నది."

"కోపమేమో."

"చెప్పకపోతే మట్టుకు కోపం గాదా."

"మరేమీ లేదులెండి. వెనకటికి మీ మోస్తరాయనే ఒకా యన..."

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics□
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

CELEBRATING OUR 100TH ANNIVERSARY

# WEIDEL REAL ESTATE

THE WAY HOME | SINCE 1915



Enhancing our clients experience through exceptional service, open communication, and expert marketing knowledge has been a Weidel tradition since 1915. I am proud to carry on this tradition by providing my clients with experience, dedication, professional knowledge and personal attention. Please contact me for all your Real Estate needs. Buying or selling a home is one of the most important decisions you make in your life. You need a knowledgeable and trustworthy Realtor for that job. You can trust me with that. I have a proven track record of helping my clients achieve their goals and can make your real estate transaction smooth, easy and stress free and a pleasant experience.

Member, National Association of Realtors.
Member, New Jersey Association of Realtors.
Member, Mercer County Association of Realtors.
Member, TREND, multiple listings

**Prema Pinninti**
*Realtor / Sales Associate*

O: 609-921-2700
C: 908-938-4971
*ppinninti@weidel.com*

**WEIDEL.COM**

At the Courtyard | 190 Nassau St | Princeton, NJ 08540

"ఆహా – ఏమిటా విరగబడి నవ్వటం... చెప్పి మరీ నవ్వు."

"ఒకాయన అన్నాట్టా... తమలపాకులూ ఇన్ని ఏ పెథపై నా ఇస్తే బాగుండూ వక్కలకు ఏం భాగ్యం ఎవర్ని అడిగినా, రెండు ఇస్తారు. సున్నం గోడకు గిల్లి రాచుకోవచ్చూ అని."

"అంటే నేనంత లేని స్థితిలో ఉన్నానా."

"మరి ఏముంది చెప్పండి ఇల్లు కట్టడానికి..."

"ఏమి లేని వాడికి అప్పు ఎల్లగా ఉండుతుంది? పోనీ అప్పు పుట్టించే శక్తి అయినా ఉంది అంటావా!" అన్నాను నేను కనుబొమ్మలెగరేస్తూ.

"మన నిజస్థితి తెలిస్తే అది పుట్టదు." అన్నది ఆవిడ ఇక ఆ జవాబుకు తిరుగులేనట్టు -

"మీ వాడికి ఇస్తున్నారు కాబోలు వేలకు వేలూ!!" అన్నాను.

"మాతమ్ముడికి ఒకరి దగ్గరకు వెళ్ళవలసిన అవసరం లేదు. వాడికేం కర్మం. మహారాజు బిడ్డ." అంది ఆవిడ గర్వంగా.

ఇట్లా మా ఆవిడ అసందర్భపు ప్రశ్నలన్నీవేసినా ఆర్థిక పరిస్థితిని గూర్చి నిరసనగా మాట్లాడటం చూస్తె నాకు ఎట్లాగుందీ! నాద ప్రపంచంలో యమ ముఖోద్భవములైన రెండు ప్రతులతో తుది శృతి క్షోభిణి యందు విషాద స్వరముతో ఇక్యం పొందుతున్న ట్లుంది. అంటే వళ్ళు మండి పోతున్నదన్నమాట. అందుకని చివరకు విసుగుతో "అయితే నేనేనా దరిద్రుడ్ని, మీ తమ్ముడు మహారాజు బిడ్డయితే!" అని అన్నాను.

"నేను అన్నానా ఏమిటి అన్నీ మీరే అనుకొంటున్నారు." అన్నది ఆవిడ జవాబుగా.

"అనకపోతే మట్టుకూ, ఏమిటీ మాటలూ!! శుభమా అంటూ ఇల్లు కట్టు కొందామనుకొంటూ వుంటే." అన్నాను ముఖం చిట్లించి కోపంగా. కోపం వచ్చిందని గ్రహించింది కాంతం... గ్రహించి... తగ్గిం ది. తగ్గి- "కట్టండి మీకో దణ్ణం. సరేనా కట్టండి ఇల్లూ, అప్పు జేయండి."

"అప్పుజేసే కడతానో, ఆదా చేసే కదతానో! అయినా మగవాళ్ళు ఏం చేస్తారో నీకెందుకూ! ప్రతిదీని నాకు కావాలని వస్తావూ. ఇక వూరుకో." అన్నాను కోపంగా.

"నేను ఏమన్నా అంటే ఒట్టు. రేపే కట్టండి." అన్నది రేపే అన్నమాట నొక్కి నొక్కి అంటూ.

"కడతాను చూస్తూండు. రేపే కడతానో లేకపోతే ఇంకా నాలుగెండ్లకే కడతానో తీరిగ్గా." అన్నాను నిర్లక్ష్యంగా నీ లేక్కేమిటి అన్నట్లు.

"మీ ఇష్టం అంటినిగా... ఇక నన్ను వాగించకండి. పెద్ద పోట్లాట అవుతుంది. ఇంతటితో పోనీయండి రికామిగా" అన్నది, మాటలలో ప్రతి అక్షరాన్నీ సాగదీస్తూ.

"నేనూ ప్రతి అక్షరాని సాగదీస్తూనే జవాబు చెప్పాను. "సకామీగానే... కడతాను, నీ సలహా ఏమిటి... నాకు నీ మాటలు వింటూంటే మంటెత్తుతుంది. మనిషియందూ... ఒక్క పిసరు అన్నా...గౌరవం లేదాయే... ఎంత చెప్పినా మనిషియందు నమ్మకం లేదాయే! ఇంతకూ నీకు స్వంత ఇల్లు ఉండే ప్రాప్తి ఉన్నట్లు లేదు. నేనేం చేసేది – ఉహూ – అటు తిరుగు."

## సంబోధన (నాడు - నేడు)

శ్రీమతి భారతి భావరాజు, బ్రిడ్జ్ వాటర్ (NJ)

పూర్వకాలంలో, మహారాజులు విచ్చేసే ముందు చాటించి మరీ చెప్పేవారు వారి గుణగణాలగురించి. "శ్రీ శ్రీ శ్రీ మహా రాజాధి రాజ, రాజమార్తాండ ... విజయనగర సామ్రాజ్యాధిపతి ... శ్రీకృష్ణ దేవరాయలు విచ్చేస్తున్నారహో...! అనే చాటింపులు, ఎన్నో వందల సంవత్సరాల క్రితం చేసిన సంబోధనలు ఈరోజు లేవు సరి కదా, అలనాటి సామ్రాజ్యాలూ, రాజులూ కూడా లేరు. చాటింపులో నూ, సంబోధనలోనే తెలిసేది పరిచయం చేయబోయే వ్యక్తి గురిం చి, అ వ్యక్తికి ఎన్ని గుణ గణములున్నాయో, ఏ ప్రాంతము వారో, ఆ వ్యక్తి యోగ్యత, అర్హత, సామర్థ్యం అన్నీ ఒక్క వాక్యంలో చెప్పేవారు. నాకెలా తెలుసనుకుంటున్నారా, నేను ఆనాటి మనిషి

ని అనుకునేరు! మీలాగే నేను కూడా పుస్తకాల ద్వారా, మన పౌరాణిక సినిమాలవల్ల, తెలుసుకొన్న 'ఊహా'జ్ఞానమే! అంత గొప్ప వ్యక్తినీ ఈరోజులలో సామాన్యంగా 'శ్రీ ... గారు' లేదా 'శ్రీమతి ... గారు' అని పరిచయం చేస్తున్నారు. భారతీయులమంతా ఏభాష లో మాట్లాడినా "నువ్వు, మీరు" తెలుగులో, "తుమ్, ఆప్" హిందీ లో ఇల్లా అన్ని భాషలలోను, తగిన పరిచయం, చుట్టరికం, అవత లివారి వయస్సు బట్టి సంభోదిస్తూన్నాం. ముందు చెప్పినవేవి కాని మరొక సంబోధన వుంది వాడుకలో. మర్యాద కోసం "గారూ" కలపడం. అదే కాక, వయసులో పెద్దవారిని "అంకుల్", "ఆంటీ" అని పిలవడం ఈనాటి కల్చర్. ఈ పిలుపులు మామూలుగా మాట్లాడుకునేటప్పుడు బాగానే వుంటుంది కాని, సభలలోనూ, రాతలలోనూ, మీటింగ్ మినిట్స్‌లలో ముఖ్యంగా, శ్రీ, శ్రీమతి అని మాత్రం అంటే సరిపోతుందని, 'గారు' అనవసరమని నా నమ్మకం. అమెరికాలో తెలుగు సమావేశాలలో తరచూ 'మూర్తి గార'నో, 'మూర్తి అంకుల్' అన్నప్పుడల్లా నాకనిపిస్తుంది ఆ మీటింగ్ మిని ట్స్ ఏ కోర్టులోనో దాఖలు చేస్తే, అమెరికాలో వకీళ్ళు మన సంఘా లలో పనిచేసే కార్యకర్తలందరూ బంధువులే సుమా అనుకోగలరు!

అసలు ఇంగ్లీషు భాష లోనే "గారు" సంబోధన లేనప్పు డు, తెలుగు వారికి ఇంగ్లీషులో ఉత్తరాలూ, ఇమైలు రాసినప్పుడు "Murty garu" అని ఎందుకు రాస్తామో! 'garu' ఆంగ్ల పదం కాదే! అసలు కొందరు ఈరోజుల్లో, తెలుగు వాళ్ళయినా ఎక్కడ 'మీరు' ఎక్కడ 'నువ్వు' అనాలో అన్న సందిగ్ధంలో పడి ఎదుటివారితో ఇంగ్లీషులో మాట్లాడుకుంటూ పోతారు. మరి 'you' అంటే గొడవే లేదని. ఇక పోతే, ఎవరినైనా ఏమని పిలవాలో, ఏ విధంగా సంబో ధించాలో ఒకప్పుడు ఫలానా పద్ధతి అనుకుంటూనే, తెలిసో తెలీకో మనం కూడా మారుతున్నాం. చరిత్రలోనూ, ఆ కాలాన్ని బట్టి, ప దవులబట్టి, సంప్రదాయాలలో మరెన్నో మార్పులు ఎన్నో తరాలు గా రావడం మనమంతా ఒప్పుకోక తప్పదు. ఇలా అందరికి తెలిసి న విషయమే నేనూ అంటున్నాననుకోండి. ఈ ఉపోద్ఘాతంతో మొద లు పెట్టి అసలు "ఒరేయ్, నిన్నేరా....ఇటు రారా " అని ఈనాటి సినిమాలో హీరోని హీరోయిన్, "ఒసేయ్, నిన్నే...ఇటు రావే" అని హీరో హీరోయిన్ ని పిలుచుకోవడం వంటి మార్పులని ఎన్ని సార్లు విన్నా, నాకు అలవాటు పడడానికి కొంత కాలం పడుతుందని ఒప్పుకుంటాను. మాతరంలో అసలు నామకరణం చేసినప్పుడు పెట్టిన పేరు అంటే కులదైవము+తాతపేరు+ముత్తాతపేరుతో బాటు ఆధు నికమైన పేరు కలిపి, 'కొల్లేరు చాంతాడు' పొడుగున పెట్టిన పేరు పక్కనపెట్టి 'బుజ్జి, నాని, చిట్టి, బాబి, చంటి' లాంటి ముద్దుపేరుతో పెరిగిపోయారు అబ్బాయిలు. వీరంతా బుజ్జి నుంచి బుజ్జన్నయ్య, బుజ్జి మావయ్య, బుజ్జి తాతయ్యలయ్యారు. అసలు పేరు అంటే అదే 'కొల్లేరు చాంతాడు' పేరు 'బుజ్జి గారికి' గుర్తుందో లేదో! అసలు విషయం మా అమ్మ చెప్పింది. పిల్లల్ని (బుజ్జి లాంటివాళ్ళని) కోపంలో తిట్టినప్పుడు పైన చెప్పిన నాలుగు పేర్లలో ఏవిధంగా సంబోధించినా ముప్పే! కాని 'బుజ్జి'ని ఏమన్నా తప్పులేదుట. ఈ ముద్దుపేరుతో పిలవడం మొగపిల్లలకే కాదు, ఆడపిల్లలకి కూడా వింటూనేవుంటాం. మాబంధువులలో పుట్టగానే 21వ రోజు ఎక్కడా అతకని 5 పేర్లతో ఒకే పాపకి నామకరణం జరిగిన మా అత్తయ్య కూతురు కూడా ఈనాడు 'బుజ్జి', బుజ్జత్తయ్య, బుజ్జిబామ్మగా మూడు తరాలలో నిలిచిపోయింది. అంటే మగ 'బుజ్జి' ఆడ 'బుజ్జి' వున్నారు మా కుటుంబంలో!!

నా చిన్నతనంలో అమ్మను, అమ్మమ్మను 'నువ్వు' అని నాన్నను 'నాన్నగారూ' అని, బామ్మ ని 'బామ్మగారూ' అని, ఇద్దరూ తాతలనూ 'తాతగారూ' అని పిలవడం నేర్పింది అమ్మ. అమ్మను మా నాన్నగారు 'నువ్వు' అనడం, నాన్నగారిని అమ్మ 'మీరు' అనడం ఈ తేడా ఎందుకా అని అనుకునేదాన్ని నా చిన్న తనంలో. నాకర్థమయినదేమంటే, "గారూ" కలిపి అమ్మ తాను పెరిగిన వాతావరణంలో, మా అమ్మమ్మ దగ్గర నేర్చుకున్న విధమే నాకు నేర్పిందని. కొన్ని కుటుంబాలలో వేరేగా పిలిచే అలవాట్లు ఉంటాయని మనకు తెలుసు.

ఇంతలోనే నాకు మా అమ్మమ్మ గుర్తుకొస్తోంది, ఇంట్లో ఏ మూల వున్నా ఎవరన్నా తుమ్మితే చాలు, తుమ్ముకన్నా గట్టిగా వినిపించేది అమ్మమ్మ 'చిరంజీవి' అనడం. తుమ్మిన ఆ బంధువు లకి ఎక్కడ అనారోగ్య సూచనలు వస్తున్నాయోనని ఆవిడ తాప త్రయం. పిలిచి ఆ బంధువుని "ఎలావున్నావు?" అని అడగడం మాత్రం నేను చూడలేదు. దీని బట్టి తెలిసేదేమంటే, పేరుతో ఫలానా మనిషని తెలియకపోయినా, పిలవకపోయినా నిస్సంకోచం

గా అమ్మమ్మ తన ధర్మం అనుకునేది "చిరంజీవి" అనడంతో.

అమ్మమ్మ మరో మాట అనేది, మన కన్నా వయసులో చిన్నవాళ్ళని 'మీరు' అని గాని 'గారూ' అని గాని పిలుస్తే వాళ్లకి అయుః క్షీణం సుమా! కాని, అట్టే పరిచయం లేనివారు, మన కన్నా చిన్నవాళ్ళని తెలిసినా, వెంటనే 'నువ్వు' అనడమేమి బాగుంటుంది? అని నాకనిపిస్తుంది. ఆ రోజుల్లో అమ్మమ్మ మాటలకి తిరుగులేదు.

'నువ్వు', 'మీరు' అని సంబోధించడం లో మరో తికమక ఏమంటే, మన దేశంలో తెలుగే కాదు, మిగత భాషలవారు కూడా ఇంటి పనులు చేసేవారిని, తమ కన్నా తక్కువ స్థోమత లో వున్న మగ, ఆడ, పెద్ద, చిన్న బేధం పట్టించుకోకుండా, యజమానులు 'ఒరేయ్!', 'ఒసేయ్', 'రారా', 'రావే' అనడమే కాదు ఆ కోవకి చెందిన ఆ స్త్రీ పురుషులు, పనిపిల్లలూ కూడా అది వారికి తగిన సంబోధనే అని ఈనాటికీ సమ్మతిస్తున్నారు. వాళ్ళకది తప్పని పించదు.

పెళ్ళిలో తరతరాలుగా పురోహితులు చెప్పే మంత్రాలకి అర్థమూ, వారు ఉపదేశించిందేమంటే, వధూవరులు ముహూర్త ము అవుతూనే భార్యాభర్తలుగా అన్నింటిలోను సమానమనీ, బండి చక్రాలలాగా జీవిత మనే బండిని సమ ఉజ్జీలో నడపాలనీ చెప్తూనే వున్నారు. ఈమధ్యనే చూసిన తెలుగు సినిమాలో భర్త అంటాడు..."భార్యాభర్తలు సమానమే కాని, భర్త కొంచెం ఎక్కువ!" అని. ఆ భర్త అన్న మాటలకి చాలానే అర్థముంది సుమా! మరో మాట, సినిమాలో సూర్యకాంతం ప్రేమగా భర్తను 'మీరు' అంటూనే, అంతలోకే కోపం వస్తే 'నువ్వు' గా మార్చడం జోకుగానే వదిలేద్దాం. భార్యను పేరుపెట్టి పిలచినా, 'అర్ధాంగి' అన్నా, పిలవడంలోనే తేడా చూపించిన మాతరంలో భర్తలు 'మీరు' గానూ, భార్య 'నువ్వు' గానూ ప్రచారమయ్యారు. ఇప్పటికీ మాతరం భార్యలు భర్తని పేరు తో పిలవడం అరుదే. పై తరాలలో, పిలుపులో తేడావున్నా, తాత గారు అమ్మమ్మను, అలాగే నాన్నగారు అమ్మనూ సమానంగా నూ, గౌరవంగానూ చూసేవారు. కాని మన పై తరం వారిలో పిలుపులో మాత్రం ఈ తేడా ఎందుకో అనిపిస్తుంది.

ఇప్పుడు మా పిల్లల తరంలో పెళ్లికాగానే భార్య భర్తలు 'నువ్వు' అనే ఒకరినొకరు పిలుచుకుంటున్నారు. ఆ పిలుపులోనే ఈతరం జంటలు చదువులలోను, ఉద్యోగాలలో ఇద్దరూ సమానమే అని తెలుస్తోంది. ఉద్యోగాలలోనే కాక, ఇల్లు నడపడం, ఇంటి పను ల్లో, పిల్లలపెంపకంలోను ఒకరికొకరు సహాయపడడం చూస్తుంటే భార్య, భర్తలిద్దరూ "నువ్వు" అని పిలుచుకోవడం ఒక విధంగా సహజమేననిపిస్తుంది. ఇక ఈవిషయం ఇక్కడతో వది లేద్దాం.

మా పెద్దమ్మాయి మాటలు వచ్చిన కొత్తలో, మావారిని నేను పిలిచినట్లే "ఏమండీ" అని పిలిచేది, అదే మావారి పేరను కుని. నవ్వుకునేవాళ్ళం మేమిద్దరం. అమెరికాలో పుట్టి పెరిగిన మాఅమ్మాయి పదేళ్ళ వయస్సులో అన్న మాటేమంటే, కొంత మంది ఎంతో కాలంగా పరిచయం తరువాత స్నేహితులుగా దగ్గరైనా, 'నువ్వు' బదులు 'మీరు' అంటారేమిటని. మా అమ్మాయి అన్నమాట ఎన్నోసార్లు గుర్తు చేసుకుంటాను ఎందుకంటే నేనే మారనప్పుడు, అందరినీ మార్చడం సులభంకాదు. మా అమ్మా యి ఉద్దేశ్యం "Mrs. Jane Smith" కొన్నాళ్ళ పరిచయంతో "Mrs. Smith" నుంచి "Jane" గా మారడమన్నమాట. ఇంకోలా చెప్పా లంటే "సీత గారూ...మీరు" నుండి "సీతా...నువ్వు" అనడ మన్నమాట. మొదటిపరిచయం తరువాత "మీరు" అని సంబో ధిస్తూ, అదే స్నేహితురాలిని కొంత కాలం తరువాత "మీరు" నుంచి "నువ్వు" గా మార్చడం కష్టమే.

ఇంతకి, నాకు తోచిన సలహాతో ఈ వ్యాసం ముగిస్తాను. పిలుపులో ఎలా సంబోధించినా, రాసేటప్పుడు మాత్రం 'గారు', 'అంకుల్' 'ఆంటీ'లు వాడకండి. సంభాషణలో మాటిమాటికీ "గారూ" వదిలేసి, పెద్దవారిని, ఎక్కువ పరిచయం లేనివారిని అసలు పేరు తో సంబోధించి, మాటలలో "మీరు" అనవచ్చు.

'లక్ష్మి, మీరు' అనడం అన్నమాట. నాకయితే మనకన్నా చిన్నవారిని, 'లక్ష్మి, నువ్వు' అనడంలో ఆప్యాయత కనిపిస్తుంది. మరి మీరేమంటారు?

## మన మందిరాలు (పెరుగుతున్న) మనస్పర్థలు

డా. ఉమ ఇయ్యుణ్ణి

ఈ విషయం ప్రస్తావించేముందు పాఠకులకి ఒక విజ్ఞప్తి. ఈ ప్రస్తావన వివాదాస్పదం అయ్యే అవకాశం ఉన్నది. కాని పెద్ద మనసు చేసుకుని, నిదానంగా ఆలోచించమని విన్నపం. ఇది విమర్శ కాదు, కాని గమ్యం ఏమిటి, ఎటు వెళ్తున్నామన్న తపన మాత్రమే.

"ఇందు గలడందు లేడను సందేహము వలదు..." అని చిన్నప్పటినుంచి మన సాంప్రదాయంలో పెరిగి, అదే నమ్మకంతో, భక్తితో ప్రతి ఇంటా ఒక గూటిలోనయినా, ఇలవేల్పును ప్రతిష్ఠించుకున్న అమెరికా వలస వచ్చిన మొదటితరం దాటిపోతున్న తరుణంలో, "మన తరువాతి తరం కోసం" అంటూ మొదలుపెట్టిన గుడులు, మందిరాలు ఇప్పుడు దాదాపు ప్రతి పెద్ద నగరంలోనూ వెలుస్తున్నాయి. అయితే ఉద్దేశ్యాలు మంచివి, ఎన్నదగినవి కాని, "Battle of Gods"-అని అమెరికాలోనే పుట్టి పెరిగిన, పెరుగుతున్న తరానికి అనిపించేలాగా చేయడం భావ్యమా? 1970 ప్రాంతాల్లో, అంటే నలభై సంవత్సరాల క్రితం అమెరికాలో తూర్పు రాష్ట్రాలకు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాతాలకు, ఒక్కో పెద్ద నగరంలో ఒక దేవాలయం ఉండేది. సంవత్సరానికి ఎన్నోసార్లు వెళ్ళలేకపోయినా, వెళ్ళినప్పుడు మనసారా ఆలయమూర్తిని దర్శనం చేసుకుని, తృప్తిగా తిరిగి వచ్చేవాళ్ళం. నిజమే, ఉద్యోగాల రీత్యా వలస వచ్చే సంఖ్యా పెరిగింది. వారితో బాటు మనం వలస తెచ్చుకున్న అలవాట్లూ మారాయి. మార్పు ప్రకృతి సహజం. సమాజం కాలంతో బాటు మారడము సహజమే. కాని ఊరికొక ఆలయమే కాక, "అడుగడుగున గుడి ఉంది" దగ్గరే ఆగిపోయి "అందరిలో గుడి ఉంది" అని మరిచిపోతున్నామా? వివిధ సంప్రదాయాలను కలబోసుకున్న హిందూ సంస్కృతి ఎంతో పురోగమించిందన్న వ్యవస్థ నుంచి మళ్ళీ ఒక్కో దేవుడికి, ఒక్కక్క దేవతకి విడివిడి ఆలయాలు కట్టుకుని, ఎక్కడకి వెళ్తున్నాము? మన తరువాత తరం మన ఆలయాలను ఎంతవరకు ఆదరించగలదు? "మతాన్ని" ఒక సబ్జెక్టుగా చదువుకునే కొంతమంది విద్యార్థులు మన గుడికి వచ్చినప్పుడు ఎన్నో ప్రశ్నలు అడుగుతారు. అందులో మొదటిది, "మీకు ఇంతమంది దేవుళ్ళు ఎందుకున్నారు? ఇన్ని గుడులు కడుతున్నారు కాని మేము చదువుకునేది, "బ్రహ్మం" ఒక్కరనే కదా" అని!! ఇది అనాదిగా ఉన్న ప్రశ్నే. కాని ఇప్పుడు దాని జోలికి వెళ్ళడం లేదు.

ఒకటి రెండు దశాబ్దాల క్రితం అంటే 1980-90 ప్రాంతాలలో కట్టిన మందిరాలు "కమ్యునిటీ సెంటర్స్" అని, ఒక పెద్ద హాల్లో అన్ని దేవతా మూర్తులను ప్రతిష్టించుకుని, అందరికి తగిన పూజా విధానాలను నిర్వర్తించి, తెలుగే కాక ఇంకొన్ని భాషలు, ముఖ్యంగా ఇంగ్లీష్ మాట్లాడగలిగిన అర్చకులని తెచ్చుకునేవాళ్ళం. లేదా ఆయా ఊళ్ళలో కొంచెం వేదం, పూజా విధానం తెలిసినవారు వారాంతరాలలో వచ్చి ఆ దేవతా మూర్తులకు పూజలు చేసేవారు. క్రమంగా తరువాతి తరంకోసం "తెలుగు బడుల"తో బాటు, శాస్త్రీయ సంగీతం, నృత్యం క్లాసులు అవేకాక SAT కోర్సులు చెప్పడం ఒక మంచి పద్ధతి ఏర్పడింది. అమ్మయ్య, స్వదేశం దాటివచ్చినా "మనది" అన్న సంస్కృతి మన తరువాతి తరానికి అందించగలుగుతున్నాం అన్న ఆత్మస్థైర్యం వస్తున్నది. ఇంతలో మరొక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం అర్జెంటుగా వస్తున్నది.

"శివాయ విష్ణు రూపాయ, శివ రూపాయ విష్ణవే" అని నేర్చుకున్నామే! శివ విష్ణువులు ఒక్కరే అయినప్పుడు (మన శ్రుతి-స్మృతి-పురాణాల ప్రకారం), మనం చెరొక గుడి కట్టి, అవికాక ప్రతి నగరంలోనూ ఒక్కో భాషకి ఒక్కక్క గుడి కట్టుకుంటే, సాధారణ జీవితంలో ఎన్నిచోట్లకు విరాళాలు ఇవ్వగలం? పోనీ ఇన్ని ఆలయాలు కట్టుకుంటున్నామే, పరస్పర అవగాహన, సఖ్యత పెంచుకుంటున్నామా?

తోటి మనిషికి ఏ భాష, ఏ దేశంవారయినా సరే, జీవితావసరాలకు సహాయపడగలుగుతున్నామా?? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగా మిగలవలసినదేనా? ఇంతకీ ఇంకా "మనస్పర్థల" గురించి ప్రస్తావించనే లేదు. ఎంతో స్నేహంగా, ఒక్క కుటుంబంలా ఉండే మనుష్యులుకూడా ఆలయనిర్మాణాల విషయంలో అభిప్రా

య భేదాలు వచ్చి విడిపోతున్నారంటే ఎంత శోచనీయం చెప్పండి. మొదలు పెట్టేటప్పటి ఉద్దేశ్యాలు చాలా మంచివయినా, ఆదర్శప్రాయంగా ఉన్నా కూడా, ఆలయ నిర్వాహకవర్గం దాక వచ్చేసరికి పోటీలు తప్పడం లేదు. పోనీ శ్రమ ఏ ఒక్కరిదీ కాదు, అందరం కలిసి కట్టుకున్నాం కాబట్టి, కలిసి నిర్వహించుకుందాం అని ఎందుకు అనిపించడం లేదు? ఎవరు అధ్యక్షులైనా ఎవరు chairperson అయినా కూడా, ఆ సర్వాంతర్యామి మ్రోల సమానమే కాదా??

అటువంటి అవగాహన లేనప్పుడు ఎన్ని ఆలయాలు నిర్మించుకుంటే ఏమిటి ప్రయోజనం? గుర్తింపు కావాలనుకోవడం మానవ ప్రకృతికి సహజం. కాని ఆ గుర్తింపు మనం చేసే పనిలోనే అంతర్గతంగా ఉంటుందికదా!

ఇంతకు ముందే పేర్కొన్నట్లు, కొన్ని ప్రశ్నలకు సమాధానం లేదేమో. మనది చేసుకున్న మనది కాని సమాజంలో మన అస్థిత్వాన్ని నిలుపుకోవడంతో బాటు, మన ఉనికి వేరొకరికి కంటకంగా కాకుండా ఉండాలనే ఆశయం అత్యాశ కాదు. ప్రతి దశాబ్దానికి ఎన్నో మార్పులు, అనుకోని పరిస్థితులు ఎదురవుతున్న సమయంలో, మనలో మనకి అంతః కలహాలు వద్దనే నివేదన.

మరి తుది నిర్ణయం ఆ భగవంతుడిదే !!!

(Please note that t views expressed in this artcle are those of the author and not necessarily reflect the opinions of the editors or TFAS.)




... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Satya Nemana**
**79 Oak Creek Rd,**
**East Windsor, NJ 08520**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

******************************************************************************************


Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*